వరంగల్ వార్త
వరంగల్ అర్బన్, రూరల్, మహబూబాబాద్, జయశంకర్, జనగామ,ములుగు
సోమవారం 6, ఫిబ్రవరి 2023 | 16 పేజీలు

## కన్నుల పండువగా వేంకటేశ్వరస్వామి, మల్లికార్జునస్వామి వారల కళ్యాణం



8లో...

# జనాల్ని ముంచైనా..
# కొంపలు కూల్చైనా

- గోదావరిపై మాఫియా పెత్తనం
- పట్టాభూముల తవ్వకాలపేరుతో - అడ్డదారి వ్యవహారాలకు శ్రీకారం
- ములుగును ముంచే పనిలో ఇసుక తోడేళ్ళు
- నది మధ్యలో తవ్వకాల కోసం రాజకీయ ఒత్తిళ్ళు
- న్యాయపోరాటం పేరుతో తప్పడు సమాచారం
- పదికి పైగార్యాంపుల కోసం అడ్డదారి ప్రయత్నాలు
- అధికారుల సర్వేలో అవన్నీ గోదారి మధ్యలోనే

**ప్రభాతవార్త ప్రతినిధి, ములుగు:**

గోదావరి నదిపై ఇసుక తోడేళ్ళ కన్ను పడింది. పట్టాభూముల్లో ఇసుక తవ్వకాల పేరుతో ఇసుక మాఫియా అరాచకం సృష్టించే దిశగా వేస్తున్న అడుగులు ప్రజలను భయాందోళనకు గురిచేస్తోంది. ములుగు జిల్లాల్లో పట్టాభూముల్లో ఇసుక తవ్వకాల అనుమతుల కోసం ఇసుక దళారులు ఆడుతున్న ఆటలో అక్కడి ప్రజల ప్రాణాలకు భరోసాలేని పరిస్థితి నెలకొంది. పట్టాభూముల మాటున గోదావరి నదిని ఆక్రమించే ప్రయత్నంలో ఇసుక దొంగలు చేస్తున్న ప్రయత్నాలు భవిష్యత్‌లో ములుగును ముంచే అవకాశాలు ఉన్నాయనే ఆందోళన అక్కడి ప్రజల్లో నెలకొంది.

2 లో..





## గద్దెల ప్రాంగణమంతా
# పోటెత్తిన భక్తులు



- తల్లులకు తనివితీరా మొక్కుల సమర్పణ
- ఆదివారం సెలవు కావడంతో కిక్కిరిసిన భక్తులు
- జాతరలో మరువలేని విధంగా పోలీసుల సేవలు
- పులకరించిన నిండు పౌర్ణమి వెన్నెల
- ఈ రోజంతా సమ్మక్క సారక్క పూజారులు జాగారం

**తాడ్వాయి, ప్రభాతవార్త :** మినీ మేడారం జాతరను పురస్కరించుకుని భక్తుల రద్దీ చివరి రోజున పెరగడంతో జాతర ప్రాంతం అంతా జన సముద్రంగా మారింది. మూడు రోజుల పాటు అత్యంత వైభవంగా నిర్వహించారు.

## అభివృద్ధి అనేది
# నిరంతర ప్రక్రియ



8లో...

# జనసంద్రంగా మేడారం





మొదటి పేజీ తరువాయి...

ఆదివారం సెలవుదినం కావడంతో తెలంగాణ ప్రాంతం నుండే దేశ విదేశాలకు చెందిన ప్రముఖులు, కళాశాల విద్యార్థులు, ఉద్యోగులు, గిరిజన సంఘాలు తరలివచ్చి మొక్కులు సమర్పించుకుని నిలువెత్తు బంగారాన్ని సమర్పించారు. ఆర్టీసీ బస్సు సర్వీసులను ఆదివారం భక్తులకు తగినట్లుగా నడిపారు. హన్మకొండ డిపో నుండి నేరుగా తాడ్వాయి మీదుగా మేడారానికి బస్సు సర్వీసులు సేవలందించాయి. భక్తులు ఎక్కువగా ఆర్టీసీ బస్సుల్లోనే జాతరకు చివరి రోజున రావడం విశేషంగా ఉంది. చీమలదారను తలపించే విధంగా బస్సుల్లో వచ్చారు. భక్తులు తల్లులకు చీర సారెలు పెట్టి తనివితీరా మొక్కుకున్నారు. మళ్ళీ ఏడాదికే వస్తామని, మమ్మల్ని మా పిల్లల్ని చల్లంగా చూడు అన్నట్లుగా దీవించమని మొక్కుకున్నారు.

**మరువలేని విధంగా పోలీసు అధికారుల సేవలు..:** మినీ మేడారం జాతరలో భక్తులు ఇబ్బందులు పడకుండా బందోబస్తును చేపట్టారు. పోలీసు అధికారులు పటిష్ట సేవలను అందించారు. జిల్లా ఎస్పీ గౌస్ ఆలం ఆదేశాల మేరకు జాతరలో గద్దెల ప్రాంతం అంతా పోలీసు బందోబస్తు చేయించారు. జంపన్నవాగు, ఐటిడిఏ క్యాంపు ఆఫీసు, ఆర్టీసీ వై.జంక్షన్, ఊరట్టం క్రాస్‌రోడ్డు, రెడ్డిగూడెం ఏరియాలో పోలీసు చెక్‌పోస్టులను ఏర్పాటు చేశారు. అదేవిధంగా గద్దెల ప్రాంతం అంతా సీసీ కెమెరా నిఘాలు పెట్టారు. డివిజన్ స్థాయి అధికారులను గద్దెల చుట్టూ విధులు నిర్వహించే విధంగా చర్యలు చేపట్టారు.

**పులకరించిన నిండు పౌర్ణమి వెన్నెల..:** మాఘశుద్ధ పౌర్ణమిని పురస్కరించుకుని జాతర చివరి రోజున పున్నమివెన్నెల ఆకాశంలో విరాజిల్లడంతో భక్తులంతా ఆశ్చర్యపోయారు. ఆనవాయితీ ప్రకారంగా గురువారం రోజున సమ్మక్క తల్లి గద్దెకు చేరే రోజు రాత్రి 8 గంటలకు ఆకాశంలో పున్నమి ప్రకాషించాల్సి ఉంది. కానీ ఈ ఏడాది నెల తక్కువ రావడంతో పున్నమి వెన్నెల జాతర చివరి రోజున రావడం ఆశ్చర్యం కలిగించింది. ఆదివారం సాయంత్రం నుండి మధ్యరాత్రి వరకు నిండు పౌర్ణమి ఉంటుందని సమ్మక్క పూజారులు తెలిపారు. ఈ ఆదివారం మొత్తం జాగారం చేస్తామన్నారు. పౌర్ణమి సమయంలోనే సమ్మక్క సారలమ్మ దేవతలు దర్శనం అవుతారని తెలిపారు. పూజారులు పవిత్ర స్నానాలు చేసి నూతన వస్త్రాలను ధరించి ఆలయంలో రాత్రి 8 గంటలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అప్పుడే అందరికి మోక్షం కలుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పూజారుల సంఘం అధ్యక్షులు జగ్గారావు, ఆలయ అర్చకులు అరుణ్‌కుమార్, ప్రధాన అర్చకులు అనిల్‌కుమార్, మునేందర్, కొక్కెర కృష్ణ, రమేష్, లక్ష్మణరావు, సమ్మయ్య, దశరథన్, బోజారావు, జనార్ధన్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, సుధాకర్, దోబె నర్సింగారావు, తదితరులు పాల్గొన్నారు.

# జనాల్ని ముంచైనా.. కొంపలు కూల్చైనా

మొదటి పేజీ తరువాయి...

జిల్లాలోని కన్నాయిగూడెం,ఏటూర్‌నాగారం మంగపేట,జంపన్నవాగు ప్రాంతాలను లక్ష్యంగా చేసుకొని ఇసుక దళారీలు పట్టాభూముల్లో ఇసుక తవ్వకాలు పేరుతో చేస్తున్న దొడ్డిదారి ప్రయత్నాలు ఆ జిల్లా ప్రజలకు శాపంలా మారనున్నాయి. పట్టాభూముల్లో తవ్వకాల పేరుతో దాదాపు 10 ర్యాపుల అనుమతి కోసం ఇప్పటికే దళారీలు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు.అందులోభాగంగా న్యాయపోరాటం పేరుతో అధికారులపై ఒత్తిళ్ళుతెస్తూ గోదావరిని విధ్వంసం చేసేదిశగా వేస్తున్న అడుగులు ములుగుజిల్లా ప్రజలను భయాందోళకు గురిచేస్తోంది.ఇసుక మాఫియా పట్టాభూముల పేరుతో అనుమతుల కోసం ప్రయత్నాలు చేస్తున్న నేపథ్యంలో వారి చేస్తున్న వ్యవహారం అడ్డదారిలో సాగుతోందనే విషయం వెలుగులోకి వస్తోంది.అయితే రైతులపేరుతో ఇసుక మాఫియా చేస్తున్న అనైతిక చర్యలు గోదావరి విధ్వంసం వైపు అడుగులు వేస్తున్న పరిస్థితి ఉంది.ఇప్పటికే ములుగు జిల్లాలో అటవీప్రాంతాల్లో ఇసుక తవ్వకాలకోసం దళారులు చేస్తున్న ప్రయత్నాలను ఏకో సెన్సిటీవ్ జోన్ పేరుతో అధికారులు అడ్డుకునే ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు.ఈ నేపథ్యంలోనే ఇసుక మాఫియా పట్టాభూముల పేరుతో గోదావరి నది మధ్యలో ఇసుక తవ్వకాలను తవ్వేందుకు చేస్తేన్న దొడ్డిదారి ప్రయత్నాల గోదావరికి ముప్పుతెచ్చే అవకాశాలు ఉన్నాయనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.ములుగు జిల్లాల్లో గోదావరి వరదల సమయంలో అనేక తోతట్టు ప్రాంతాలు ముంపుకు గురిఅవుండగా గోదావరి సైతం కోతకు గురి అవుతూ ప్రమాదపు సంకేతాలను ఇస్తున్న నేపథ్యంలో పట్టాభూముల్లో ఇసుక తవ్వకాల పేరుతో ఇసుక తోడేళ్ళు చేస్తున్న ప్రయత్నం జిల్లాను మరింత ప్రమాదంవైపు నెట్టేస్తోంది.ఇప్పటికే గోదావరి నదిపై భారీకరకట్టను నిర్మించాలనే డిమాండ్ జిల్లావ్యాప్తంగా పెరుగుతున్న పరిస్థితుల్లో గోదావరినే విచ్ఛన్నం చేసేదిశగా ఇసుక మాఫియా చేస్తున్న ప్రయత్నాలను జిల్లా కలెక్టర్ అడ్డుకోవాల్సి ఉంటోంది.గోదావరి వరదల తీవ్రతపై పూర్తి అవగాహన ఉన్న ములుగుజిల్లా కలెక్టర్ ప్రస్తుతం ఏటూర్‌నాగారం కన్నాయిగూడెం,జంపన్నవాగు మంగపేట ప్రాంతాల్లో అనుమతుల కోసం వచ్చిన పట్టాభూముల దరఖాస్తును నిశితంగా పరిశీలించి నిజాయితీతో కూడిన పర్వేలు చేయించాలనే అభిప్రాయాలు ప్రజల్లో వ్యక్తంఅవుతున్నాయి.

**ఆ ర్యాంపులన్నీ గోదావరి నడిమధ్యలోనే...**

.ఏటూర్‌నాగారం కన్నాయిగూడెం,జంపన్నవాగు మంగపేట ప్రాంతాల్లో పట్టాభూముల్లో ఇసుక తవ్వకాల పేరుతో సాగుతున్న వ్యవహారంలో ఇసుక మాఫియా కోట్లల్లో దండుకు ప్రయత్నాలు చేస్తున్న నేపథ్యంలో ఆయా ర్యాంపులన్నీ గోదావరి మధ్యలోనే ఉన్నాయనే విషయం అధికారుల విచారణలో వెలుగుచూసినట్లు తెలుస్తోంది.గోదావరి నదిలో ఇసుక తవ్వకాలకు ఎట్టిపరిస్థితుల్లో అవకాశం ఇచ్చేదిలేదనే పక్కా నిర్ణయం కలెక్టర్ ,మైనింగ్ అధికారుల తీసుకుంటే ములుగు జిల్లాను ముంపు ముప్పునుండి రక్షించిన వారౌతారు.న్యాయపోరాటం పేరుతో ఇసుక మాఫియా తప్పుడుసమాచారంతో అధికారులపై ఒత్తిడి తెస్తున్న పరిస్థితిని అధికారులు అధిగమించాల్సిన అవసరం ఉంది.పకడ్బందీ పర్వేద్వారా పట్టాభూముల పేరుతో మాఫియా ఆడుతున్న ఆరాచన ప్రయత్నాలను న్యాయంగా అడ్డుకోవాల్సిన అవసరంఉంది.

# కే కన్వెన్షన్ హాల్ ప్రారంభోత్సవంలో ఎర్రబెల్లి

**ప్రభాతవార్త, పోచమ్మమైదాన్:** గ్రేటర్ వరంగల్‌కు చెందిన కాసం పున్నం, రణధీర్, ప్రవీణ్ వారు నూతనంగా ప్రారంభించిన కే కన్వెన్షన్ హాల్ ప్రారంభోత్సవంలో బీజేపి రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు పాల్గొని యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారి వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పేద పండితులు సుమన్ శర్మ, బిజేపి నాయకులు కందిమల్ల మహేష్, ముఖ్య నాయలకులు తదితరులు పాల్గొన్నారు.



# కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దింపే వరకు విశ్రమించవద్దు

- బిఆర్ఎస్ వైఫల్యాలను ప్రజాక్షేత్రంలో ఎండగట్టాలి
- రాబోయే ఎన్నికల్లో కాషాయ జెండా ఎగురవేయడం లక్ష్యంగా పనిచేయాలి
- శక్తి కేంద్రాల కార్నర్ మీటింగ్స్ సక్సెస్ చేయాలి
- బిజెపి మానకొండూరు అసెంబ్లీ కన్వీనర్ జగన్ రెడ్డి



**తిమ్మాపూర్, ప్రభాత వార్త:** నీళ్లు, నిధులు, నియామకాల కోసం కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం కేసీఆర్ కుటుంబ పాలనలో బందీ అయిందని, 9 ఏళ్ల పాలనలో ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తూ, మోసపూరిత హామీలు వాగ్ధానాలతో ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్న కేసీఆర్ ప్రభుత్వ తీరును, వైఫల్యాలను ఇంటింటికి వివరించాలని, రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాల్సిన సమయం ఆసన్నమైందని, ఫ్రభుత్వాన్ని గద్దె దించే వరకు బిజెపి శ్రేణుల విశ్రమించవద్దని, కార్యచణతో ముందు కొనసాగాలని బిజెపి మానకొండూరు అసెంబ్లీ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం తిమ్మాపూర్ మండలం అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వర్ చారి అధ్యక్షతన బిజెపి మండల కార్యవర్గ సమావేశం మన్నెంపల్లి గ్రామంలో జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... ఎన్నికలకు సరిగ్గా ఏడాది సమయం ఉందని, రాబోయే ఎన్నికల్లో బిజెపి సత్తా చాటడానికి శకినత కేంద్రాల వారిగా త్వరలోకార్యక్రమాలు జరుగుతాయని, శక్తి కేంద్రాల యూనిట్‌గా కార్నర్ మీటింగ్ లు ఉంటాయని తెలిపారు. ఈ మీటింగ్‌లను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కేసీఆర్ ప్రభుత్వం అనాలోచిత వ్యవహారాల వల్ల ప్రజలు, ఉద్యోగులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మోసపూరిత వాగ్ధానాలతో తెలంగాణ ప్రజానికాన్ని నమ్మించి మోసం చేసిందన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత మన బతుకులు మారలేదని అనాననరు. రెక్కల కష్టమే మిగిలిందని, కేసీఆర్ కుటుంబమే బాగుపడిందే తప్ప ఇతర ప్రజానీకం బాగు పడింది లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల రుణమాఫీ, ఉచిత ఎరువులు, లక్ష ఎకరాలకు సాగునీరు, కేజీ టు పిజీ, దళితులకు మూడు ఎకరాల భూమి, అసెంబ్లీ నియోజకవర్గానికి వంద పడకల ఆసుపత్రి, జిల్లాకు ఓ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, మండలానికి 30 పడకల ఆసుపత్రి, 24 గంటల విద్యుత్, డబుల్ బెడ్ రూంలు, నిరుద్యోగ భృతి 3016 లాంటి అనేక హామీలను అమలు చేయడంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఘోరంగా మోసం చేసిందని అన్నారు. తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్న కేసీఆర్ విధానాలను ప్రజలకు వివరించాలని, ప్రభుత్వాన్ని గద్దె దించాలని పేర్కొన్నారు. బిజెపి అధికారమే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర, జిల్లా కార్యవర్గ సభ్యులు తమ్మిశెట్టి మల్లయ్య, బూట్ల శ్రీనివాస్, మావురపు సంపత్, సీనియర్ నాయకులు, బూత్ కమిటి అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల్లో దేశంలోనే తెలంగాణ మొదటి స్థానం

**- ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి , ఎమ్మెల్సీ తానుపర్తి భాను ప్రసాదరావు**

**ఎలిగేడు,ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డక సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ముందు వరుసలో ఉందని ఎమ్మెల్సీ తానుపర్తి భాను ప్రసాదరావు,పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డిలు అన్నారు. ఆదివారం రోజున ఎలిగేడు మండలం శివపల్లి గ్రామంలో 22 లక్షల పిఎసిఎస్ నిధులతో నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గోదామును, దూళికట్ట గ్రామంలో గ్రామ పంచాయతీ నిధులతో నిర్మించిన దుకాణాల సముదాయాన్ని 14 లక్షళ ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎస్ నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్ల నిర్మాణానికి గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ శ్రీలక్ష్మీ ప్రసన్న గ్రామైక్య సంఘ భవనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తానిపర్తి స్రవంతి మోహన్‌రావు,జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మండిగ రేణుక రాజనరసయ్య,సర్పంచులు దుగ్యాల శ్వేత సంతోష్‌రావు,గొల్లె కావేరి భూమేష్,సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు మాడ కొండల్‌రెడ్డి,ఐలయ్యయాదవ్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.



# కుటుంబ కలహాలతో నిండు ప్రాణం బలి

**చెన్నారావుపేట, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**
కుటుంబ కలహాల నేపథ్యంలో నిండు ప్రాణం బలైన సంఘటన మండలంలోని అక్కల్‌చెడ గ్రామంలో ఆదివారం నెలకొంది. స్థానికులు పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని కాల్‌నాయక్‌తండా గ్రామ శివారు. తొర్రగుట్టతండాకు చెందిన లావుద్య చిలుకమ్మ బద్రు దంపతుల కూతూరు త్రిష(23)ను గత మూడు సంవత్సరాల అక్కల్‌చెడ గ్రామానికి చెందిన ఇస్లావత్ పోరమ్మ రూప్లా దంపతుల కుమారుడు తిరుపతికి ఇచ్చి వివాహం జరిపించారన్నారు. తొలుత వీరి కాపురం అన్యొన్యంగా జరుగగా వీరికి ప్రస్తుతం పది నెలల వయసు కలిగిన చిన్నారి కూతురు ఉందన్నారు. కాగా శనివారం రాత్రి ఇంట్లో భార్య భర్తల మధ్య గొడవలు జరిగాయన్నారు. ఈ క్రమంలో మనస్థాపానికి లోనైనా త్రిష సమీపంలోని వ్యవసాయ బావిలో పడి ఆత్మహత్యకు పాల్పడిందన్నారు.



విషయం తెలుసుకున్న మృతురాలి బందువులు స్థానికులు ఘటన స్థలానికి పెద్ద సంఖ్యలో చేరుకున్నారు. శవాన్ని ఒడ్డుకు చేర్చాక ఆమె పుట్టింటి బందువులు, తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపించారు. కాగా మృతురాలి తండ్రి భద్రు ఇచ్చిన ఫిర్యాదు మేరకు భర్త తిరుపతి, అత్తమామలు పోరమ్మ రూప్లా, మరిది రాజేందర్‌లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# క్రికెట్ మ్యాచ్‌లో విజేతగా నిలిచిన విఎండి

**- సెస్ చైర్మన్ చేతుల మీదుగా నగదు బహుతి, ట్రోఫీలు ప్రదానం**
**- మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్... మ్యాన్ ఆఫ్ ది సిరీస్‌గా విష్ణు విరాట్...**
**- క్రీడాకారులకు టీ షర్ట్స్ అందజేత**



**వేములవాడ, ప్రభాతవార్త :**
రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని పెద్దూరులో జరుగుతున్న జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌లో ఆదివారం విఎండి 11 జట్టు విజేతగా నిలిచింది. రన్నర్ ఆఫ్‌గా పెద్దూర్ టీం గెలుపొందింది. గత నెల రోజులుగా ప్రతి మ్యాచ్‌లో హోరాహోరీగా విజయం సాధిస్తూ వస్తున్న విఎండి 11 టీం ఫైనల్లో పెద్దూరు టీంతో హోరాహోరీగా మ్యాచ్ రసవత్తరంగా విఎండి టీం ఆడి, మ్యాచ్ ఆఫ్ ది మ్యాచ్, మ్యాన్ ఆఫ్ ది సిరీస్ విష్ణు విరాట్ కైవసం చేసుకున్నారు. గెలుపొందిన విజేతలకు రాజన్న సిరిసిల్ల జిల్లా సెస్ చైర్మన్ చిక్కాల రామారావు ముఖ్య అతిథిగా విచ్చేసి ట్రోఫీలను, ఫ్రైజ్ మనీని 20 వేల రూపాయల చెకు ్కను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, ఓడిపోయినంత మాత్రాన విజయం పొందలేదని భావన క్రీడాకారులకు ఉండకూడదని, ఓడిపోవడానికి కారణమైన లోపాలను సరిచేసుకుని విజయం దిశగా ప్రయత్నించాలని క్రీడాకారులకు సూచించారు. గెలుపొందిన విఎండి 11 విజేతలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో 7వ వార్డు కౌన్సిలర్ రెడ్డి నాయక్, 9వ వార్డు కౌన్సిలర్ లింగంపల్లి సత్యనారాయణ, టోర్నమెంట్ స్పాన్సర్ గ ంద్ర రమేష్‌రావు, క్రికెట్ ఆర్గనైజింగ్ కమిటీ పెద్దూరు సభ్యులు, పెద్ద ఎత్తున క్రీడాకారులు పాల్గొన్నారు.

# బిజేపీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలి : శ్రీనివాస్.



**మంగపేట ఫిబ్రవరి5, ప్రభాతవార్త**
మంగపేట మండల కేంద్రంలో ఆదివారం బిజేపీ మండల అధ్యక్షులు లోడె శ్రీనివాస్‌గౌడ్ ఆధ్యక్షతన మండల కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి మండల ఇంచార్జి తక్కెళ్ళపల్లి దేవేందర్ పాల్గొన్నారు. వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని కోరారు.

మండల అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ బిజేపీ జిల్లా సమావేశాల వివరాలను తెలిపారు. పార్టీ మొక్క సంస్థాగత కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. మండల పరిధిలో ఉన్నటు వంటి సమస్యలపై తీర్మాణాలు ఆమోదించడం జరిగింది. పార్టీ భవిష్యత్ కార్యక్రమాలను కార్యాచరణలను చర్చించడం జరిగింది. బిజేపీ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజల్లోకి తీసుకు వెళ్ళాల్సిన అవసరం ఉందని తెలిపారు. మండల పరిధిలోని ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం మొక్క వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని సూచించారు. ప్రధానంగా మండల సమస్య లైనటువంటి పోడు భూములకు పట్టాలు, కరెంట్ కోతల సమస్య, ఆర్‌టీసీ చార్జీల పెంపు, విద్యుత్ చార్జీల పెంపు, మండల పరిధిలో విచ్చల విడిగా బెల్ట్ షాపుల్లో మద్యం అమ్మకాలు, ఇంటింటికీ పన్నుల మోత, మండలంలో స్థానిక సంస్థల ఎన్నికలు లేక పోవడం, అధికారుల ఇష్టా రాజ్యంగా జరుగుందని పనులు జరగడ ం లేదని అభివృద్ధి పనులకు ఆటంకం ఏర్పడుతుందని, త్వరితగతిన రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుని మండల పరిధిలో స్థాకని సంస్థల ఎన్నికలు జరిగేలా చూడాలని, మండల పరిధిలో ఉన్నటు వంటి గిరిజన, గిరిజనేతర సమస్యలు త్వరగా పరిష్కరించేలా చూడాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం చిరు వ్యాపారులకు ముద్ర లోన్లు పెద్ద ఎత్తున అందించిందని, పీఎంఇజీపీ ద్వారా చిన్న పరిశ్రమలకు చేయూతను అందించిందని, పీఎంకిసాన్ సమ్మాన్ నిధి యోజన ద్వారా ఒక వ్యక్తికి 6వేలు అందిస్తుందని, రైతులు ఉపయోగిస్తున్నటు వంటి ఎరువులపై పెద్ద మొత్తంలో 1ఎకరాకు 15వేలు చొప్పున సబ్సిడీ అందిస్తుందని హైద్రాబాద్ నుండి భూపాలపట్నం వరకు నేషనల్ హైవే 136కోట్లతో 4దారుల రోడ్డును మంజూరు చేశారని శ్రీనివాస్ తెలిపారు. కేంద్రంలో రాబోయేది బిజేపీ ప్రభుత్వమేనని అన్ని రాష్ట్రాలో కూడా బిజేపీ ప్రభుత్వం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దానికి తగిన ప్రణాళికతో ముందుకు వెళ్ళాలని కార్యకర్తలకు నాయకులకు సూచించడం జరిగింది. ఈనెల 10వ తేది నుండి 25వరకు బూత్ కార్నర్ మీటింగ్‌లు నిర్వహించాలని దానికి ప్రతీ ఒక్క కార్యకర్త నాయకులు సహాయ సహాకారాలు అందించాలని కోరారు. ఈమీటింగ్‌లలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొనేలా చూడాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గాజుల క్రిష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు అల్లె జనార్ధన్, జిల్లా కార్యదర్శి పోడెం రవిందర్, మండల ప్రదాన కార్యదర్శి మల్‌రెడ్డి సుధాకర్‌రెడ్డి, జిల్లా మైనార్టీ అధ్యక్షులు ఎండీ యాకూబ్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు రామిడి సురేష్, గంధసిరి శ్రీనివాస్, జిల్లా కిసాన్‌మోర్చా ఉపాధ్యక్షులు దంతనపల్లి నరేందర్, జాడి రాంబాబు, గాలి వేణు, దుర్గం నర్సింహారావు, భూక్యా రతన్‌సింగ్, చీకట్ల యాకస్వామి, ఆవుల సతీష్, బోనగిరి యాదగిరి, గాదె శ్రీనివాసాచారి, రామటెంకి సమ్మయ్య, గోమాసు సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# రాష్ట్ర స్థాయి బాల్ బ్యాడ్మింటన్‌కు ఖలీద్ ఎంపిక

**కమలాపూర్ ప్రభాతవార్త ఫిభ్రవరి 05:**
ఖరీంనగర్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆద్వర్యంలో ఆదివారం నిర్వహించిన జిల్లా స్థాయి సబ్ జూనియర్ బాల బాలికల ఎంపికలో రాష్ట్ర స్థాయి అండర్ 14విభాగంలో మండలానకి చెందిన మహ్మద్ ఖలీల్ ఎంపికయ్యాడు. మండలంలోని మర్రిపల్లి గూడెం జిల్లా పరిషత్ హై స్కూల్‌లో 8వ తరగతి చదువుతున్న మహ్మద్ ఖలీల్ బాల్ బ్యాడ్మింటన్ ఆటలో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయిలో ఎంపిక అయ్యాడని అసోసియేషన్ జనరల్ సెక్రెటరి దర్గయ్య తెలిపారు, ఈ సంధర్బంగా ఖలీల్‌ను గ్రామ ప్రజలు పాఠశాల విధ్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు అభనందనలు తెలియజేశారు.



# పేదలకు దుప్పట్లు పంపిణీ



**వేలేరు ప్రభాతవార్త ఫిభ్రవరి 05:**
వేలేరు మండలం పీచర గ్రామంలోని లిటిల్ స్టార్ పాఠశాల యాజమాన్యం ఇంజపూరి వీరస్వామి జ్ఞాపకార్ధం ఆయన కుమార్తె వన్నం లక్ష్మి సత్య బూషన్‌లు వృధ్ధులకు దివ్యాంగులకు పారిశుధ్ద కార్మికులకు ఆదివారం దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలకు ఎంతో కొంత సహాయం చేయాలని ఆలేచనతోనే దుప్పట్లు పంపిణీ కార్యక్రమం చేశామని పేద ప్రజలను ఆదుకోడానికి దాతలు ఎవరైనా ముందుకు వచ్చి సహాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విధ్యార్ధులు ఉపాద్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ మహారాజ్ నూతన కమిటీ ఎన్నిక



**ఖానాపురం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**
సేవాలాల్ మహారాజ్ నూతన కమిటిని ఆదివారం ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా గుగులోతు రామస్వామి, మండల అధ్యక్షులుగా జాటోతు సదర్‌లాల్, ఉపాధ్యక్షులుగా గుగులోతు సోమ్లానాయక్, తేజావత్ రెడ్యా, బాదావత్ హట్యానాయక్, భూక్య కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా గుగులోతు బాలునాయక్, సహాయ కార్యదర్శులుగా లావుద్య చందు, దారావత్ దేవేందర్, బోడ దేవ్‌సింగ్, తేజావత్ బద్రు, మాలోతు లింగ్యానాయక్ కోశాధికారిగా ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో ఖానాపురం మండలానికి చెందిన గిరిజన సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులు ఇతర ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు ఎన్నికయ్యారు.

పరకాల వార్త

# రోడ్డు మీద సంచరిస్తున్న పశువులు

**- తరుచూ ప్రమాదాలు**

**- రాత్రి సమయాల్లో ఎక్కువగా జరుగుతున్న ప్రమాదాలు**

*పరకాల- (ప్రభాతవార్త)*

ఇటీవల కాలంలో పట్టణంలోని ప్రధాన రోడ్ల మీద పశువులు సంచరించటం వల్ల తరుచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ముఖ్యంగా రాత్రి సమయాల్లో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. పట్టణంలోని ప్రధాన రహదారి అయిన బస్టాండ్ చౌరస్తా నుండి అంబేద్కర్ సెంటర్ వరకు అదేవిధంగా వెల్లంపల్లిరోడ్డులో తరుచూ పశువులు సంచరిస్తున్నాయి. వీటి వలన ప్రమాదాలు జరిగే



అనేక మంది గాయపడిన సంఘటనలు చోటుచేసుకున్నాయి. ద్విచక్ర వాహనాలు వెళుతున్న సమయంలో ఒక్కసారిగా పశువులు నెట్టుకోవటంతో వాహనాల మీద పడటంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని పట్టణ ప్రజలు యజమానులకు అప్పగించటం చేయవలసింది. కానీ అధికారులు పట్టించుకోవడం లేదు. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం ప్రతి పశువులకు జియో ట్యాగింగ్ స్టిక్కర్ వేయటం జరిగింది. దీని ద్వారా యజమాని ఎవరు సులువుగా గుర్తించవచ్చు. దానిని యజమానికి అప్పగించే అవకాశం ఉంది. కానీ అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదు. ముఖ్యంగా బస్టాండ్ చౌరస్తా ప్రాంతంలో ఎక్కువగా రద్దీగా ఉంటుంది. ఆ ప్రాంతంలో ఇటీవల అనేక ప్రమాదాలు పశువుల రోడ్డుమీదకు రాకుండా చర్యలు చేపట్టాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. మున్సిపల్ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే ఆరూరి

*పర్వతగిరి, ఫిబ్రవరి 5, (ప్రభాతవార్త)*



అరూరి గట్టుమల్లు మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కేసిఆర్ ప్రీమియర్ లీగ్ పేరుతో నిర్వహిస్తున్న వర్ధన్నపేట నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పర్వతగిరి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మైదానంలో అరైఊరి గట్టుమల్లు ఫౌండేషన్ సెక్రటరీ అరూరి విశాల్‌తో కలిసి టాస్‌వేసి టోర్నమెంట్‌ను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే బ్యాటింగ్ చేసి సందడి చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అరూరి రమేష్ మాట్లాడుతూ యువతను క్రీడా రంగంలో ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో అరూరి గట్టుమల్లు మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కేసిఆర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అరూరి గట్టుమల్లు మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వర్ధన్నపేట నియోజకవర్గంలోనే కాకుండా ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఎంతో మంది నిరుపేదలకు, విద్యార్థులకు, క్రీడాకారులకు ఆర్థికంగా అండగా నిలవడంతో పాటు కరోనా విపత్కర పరిస్థితులలో వేలాది మంది నిరుపేదలకు నిత్యావసర సరుకులతో పాటు ఆర్థికంగా అండగా నిలిచిందని పేర్కొన్నారు. ఈ టోర్నమెంట్‌లో మొదటి బహుమతి లక్ష రూపాయలు, రెండవ బహుమతి 50వేల రూపాయలతో పాటు సూపర్ 8కు అర్హత సాధించిన ప్రతీ టీంకు ఫైనల్‌కు అర్హత సాధించిన టీంలు మనిషా 10వేల రూపాయల నగదు ప్రోత్సాహన్ని అందజేయడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, నాయకులు క్రీడాకారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారునికి నంది అవార్డు

*రాయపర్తి, ఫిబ్రవరి 5, (ప్రభాతవార్త)*

మండలంలోని పెర్కవేడ్ గ్రామానికి చెందిన ఉద్యమకారుడు తాటికాయల శ్రీనివాస్ ఉద్యమ సమయంలో చురుకుగా ఉద్యమంలో పాల్గొన్నందుకుగాను రాష్ట్ర స్థాయి ఉత్తమ నంది అవార్డును ఆదివారం అందుకున్నారు. తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో హన్మకొండలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆడిటోరియంలో ఉద్యమ, కవి, గాయాలకు రాష్ట్ర స్థాయి ఉత్తమ నంది అవార్డులను తెలంగాణ మలిదశ ఉద్యమంలో స్వరాష్ట్ర సాధన కోసం నిరంతరం కృషి చేసిన ఉద్యమ కవి, గాయకులకు డప్పు వాయిద్య నృత్య కళాకారులకు ఉత్తమ నంది అవార్డు గ్రహీతలుగా గుర్తించి నంది అవార్డుతో సత్కరించారు. ప్రజాకవి గాయకురాలు విమలక్క, నేర్నాల కిషోర్‌కుమార్, మానుకోట ప్రసాద్, గిద్దెరాం నర్సయ్య, డాక్టర్ వెన్నెల సినారె, దరువు అంజన్న, యుద్ధనౌక ఏపూరి సోమన్న, దారా దేవేందర్, ఎర్రన్న, గద్దం సాంబయ్య, తెలంగాణ ఉద్యమ కళాకారులు ఐక్యవేదిక వరంగల్ జిల్లా అధ్యక్షులు బుల్లెట్ వెంకన్న, ఉపాధ్యక్షులు పాలాటి రాజు, కార్యదర్శి బిర్రు సురేందర్, ఉద్యమ కళాకారులు, రాజు, స్వామి, విజయ, మాదిగ, బోర్రు మహేందర్, నాగలక్ష్మి, స్వప్న, శైలజ తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు ఇబ్బందులు లేకుండా, కరెంటు సౌకర్యం కల్పించాలి

**కాంగ్రెస్ నేతల డిమాండ్**

*పరకాల, ఫిబ్రవరి 5, (ప్రభాతవార్త)*

విద్యుత్ సదుపాయం కల్పిస్తున్నామని టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రగల్బాలు పలుకుతుంటే ఇక్కడ రైతుల పంటలకు త్రిఫేస్ కరెంటు ఇవ్వకపోవడంతో పంటలకు నీరు అందక రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కట్కూరి దేవేందర్‌రెడ్డి ఆరోపించారు. ఆదివారం పరకాల పట్టణం కేంద్రంలోని ఫీజ్ ఆఫ్ కాల్ ఎదుట స్థానిక కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంతో కరెంటు మోటర్లకు విద్యుత్ అందకపోవడంతో పంటలకు సరిపడా నీరు అందడం లేదని ఓ వైపు పంటలు పండక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే విద్యుత్ శాఖ అధికారులకు చీమకుట్టినట్లు కూడా లేదని ఆయన అన్నారు. విద్యుత్ అధికారులు మండలంలో ఫీడర్‌కు పూర్తిగా కరెంటు సరఫరా నిలిపివేయడంతో వ్యవసాయ పంటలకు ఇతర పంటలకు నీరు అందక రైతులు నానా తంటాలు పడుతున్నారని అప్పులు చేసి పెట్టుబడులు పెట్టి పడించిన తోటలకు పంటలకు అనేక రోగాలు వైరస్‌లు సోకి ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో కరెంటు ఎప్పుడు వస్తుందో తెలియని అయోమయానికి గురవుతూ రైతులు తోటలలో పడిగాపులు రాస్తు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. బిల్లులు చెల్లించని రైతులకు కరెండు నిలిపివేయడం అమానుషమని చేతికొచ్చిన పంటలకు నీరు అందక పంట నష్టం వచ్చి రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి రైతుల పంట పొలాలకు, తోటలకు సరిపడా కరెంటును అందించాలని లేని యెడల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి సబ్‌స్టేషన్ ఎదుట ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు కొయ్యాడ శ్రీనివాస్, పంచగిరి జయమ్మ, కౌన్సిలర్ ఎక్స్ ఎంపిపి రాంమూర్తి, ఎండి అలీ, విజయ, పంబం శ్రీనివాస్, రవికుమార్, రాకేష్, సదన్‌కుమార్, పరేమేశ్వర్, పుట్టరాజు, మామునూరి రాజు, రఘుపతి, మండల రామచంద్రు, కొత్తపల్లి రవి, సుమన్, సంపత్, చంద్రమౌళి, శ్రీనివాస్, చగంల్ పరమేశ్వర్, తిరుపతి, నడికూడ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్, మలహల్‌రావు, దాడ రవీందర్‌రెడ్డి, వివిధ మండల గ్రామాల కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# పాఠశాల పునఃనిర్మాణానికి పూర్వ విద్యార్థులు తొలి అడుగు

**-పాఠశాల భవన నిర్మాణానికి భూమి పూజ**

*దుమ్ముగూడెం, (ప్రభాతవార్త) :*



చిన్నతనంలో తాము చదువుకున్న పాఠశాల శిథిలావస్థకు చేరి ప్రస్తుతం ఆ పాఠశాలలో కూర్చొని విద్యాబుద్ధులు నేర్చుకోవడానికి సరైన భవనం లేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితిని చూసి చలించి పూర్వ విద్యార్థులందరూ నడుం బిగించి ఆ పాఠశాల పునఃనిర్మాణానికి పూనుకున్న వైనం దుమ్ముగూడెం గ్రామంలో చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి ... దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న సీఎస్ఐ పాఠశాల భవనం పూర్తిగా శిథిలమై పాఠశాలను నిర్వహించలేని పరిస్థితిలో ఉండటాన్ని గమనించిన పూర్వ విద్యార్థులు 1975లో 5వ తరగతి, 1980లో 5వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులందరూ పాఠశాల భవనం నిర్మించడానికి పూనుకున్నారు. ఇందులో భాగంగా సోమవారం పాఠశాల భవన నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. పూర్వ విద్యార్థులైన కొర్రపాటి సూర్యప్రకాష్, ఎం.డి.జానిపాషా, కందుకూరి సత్యగణేష్‌లు మాట్లాడుతూ .. తాము చిన్ననాడు చదువుకున్న పాఠశాల పరిస్థితిని చూసి తమ వంతు సహాయంగా పాఠశాల భవన నిర్మాణం చేయగలుచుకున్నామని ఇంకా ఆ పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు సహకరిస్తే పాఠశాల భవన నిర్మాణం త్వరగా పూర్తి అవుతుందని వారు అన్నారు. తాము చిన్ననాడు చదువుకున్న పాఠశాల ఆవరణలో నూతన భవన నిర్మాణానికి తొలి అడుగు వేశామని వారు తెలిపారు. ఇది ఎంతో ఆనందించదగ్గ విషయమని సంతృప్తిని ఇచ్చే సంఘటన అని వారు సంతోషం వ్యక్తం పరిచారు. ఈ భవన నిర్మాణం రెండు గదులతో నిర్మించి విద్యార్థులు లెట్రిన్, బాత్రూం నిర్మాణాలు కూడా చేపడతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఐశెట్టి శంకర్‌రావు, యామాని భాగ్యలక్ష్మి, లంకా గజలక్ష్మి, ధనిశెట్టి కమలాదేవి, చుక్కా పద్మలత, కుప్పిలి చిట్టిబాబు, వేముల వెంకటేశ్వరరావు, చిర్లాని రామారావు, ఎస్కే అహ్మద్, అభిషేక్, తదితర పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



# బడ్జెట్‌లో విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలి

**ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి5 ప్రభాతవార్త :**
తెలంగాణ శాసనసభలో ప్రవేశపెట్టబోయే బడ్జెట్‌లో విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలని పీడీఎస్‌యు కోశాధికారి వెంకట్‌రెడ్డి డిమాండ చేశారు. స్వరాష్ట్ర సాధనకోసం ముందుండి ఉద్యమాన్ని నడిపించిన విద్యార్థులకు సొంత రాష్ట్రంలో తెలంగాణ ప్రభుత్వం యేటికి యేటా విద్యారంగానికి అరకొర నిధులు కేటాయిస్తు విద్యారంగాన్ని పూర్తిగా విస్మరిస్తున్నారని, సమైక్య పాలనలో కంటే స్వరాష్ట్రంలో విద్యారంగానికి అరకొర నిధులు కేటాయిస్తు బడుగు బలహీన వర్గాలకు విద్యను దూరం చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. కేజీ నుంచి పీజీ వరకు ఉచిత నిర్బంధ విద్యను అందిస్తామని చెప్పిన సీఎం కేసీఆర్ దానిని గాలికి వదిలేశారన్నారు. అలాగే రాష్ట్రంలో ప్రభుత్వ యూనివర్శిటీలకు సరిపడా నిధులు కేటాయించకుండా ప్రైవేటు యూనివర్శిటీలకు విచ్చలవిడిగా అనుమతులు ఇవ్వడం సిగ్గుచేటన్నారు. అలాగే విద్య ప్రైవేటీకరణ, కార్పోరేటీకరణ చేసి విద్యతో వ్యాపారం చేస్తున్నారని, పెండింగ్ లో ఉన్న ఉపకార వేతనాలు, ఫీజు రియంబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని వారు తెలిపారు. అలాగే 2018ఎన్నికల హామీ ప్రకారం అర్హులైన నిరుద్యోగులందరికి నిరుద్యోగ భృతిని వెంటనే ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



# కాంగ్రెస్ నాయకులు హాత్ సే హాత్ జోడిస్తారా

**ముస్తాబాద్, ప్రభాతవార్త :**
మండలంలో కాంగ్రెస్ పార్టీకి బలమైన కార్యకర్తలు ఓటు బ్యాంకు ఉన్నప్పటికీ నాయకుల మధ్య వర్గ పోరు కార్యకర్తలను ఉక్కిరి, బిక్కిరి చేస్తున్నాయి. ఈ సమయంలో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పిలుపు మేరకు గ్రామాల్లో నిర్వహించాల్సిన హాత్ సే హాత్ జోడో కార్యక్రమంలో నైనా విభేదాలు పక్కనపెట్టి హాత్ సే హాత్ జోడిస్తారా లేదా అని మండలంలో సర్వత్ర చర్చ నెలకొంది. శుక్రవారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడి ముందే రెండు వర్గాలుగా చీలిపోయి ఒకరిపై ఒకరు నువ్వా నేనా అన్నట్లుగా ఆరోపణలు, ప్రత్యారోపణలు చేసుకున్న నేపథ్యంలో ముందు ముందు జరగబోయే పార్టీ కార్యక్రమాలైనా విభేదాలకు తావు లేకుండా కలిసికట్టుగా చేసుకుంటే బాగుండని పార్టీ సామాన్య కార్యకర్తలు, ఓటరుల కోరుకుంటుండగా కాంగ్రెస్ పార్టీ గంగానది లాంటిదని ఎన్నో ఒడిదొడుకులను ఎదుర్కొంటూ జీవనది ప్రవహించినట్లుగా ఎన్ని వర్గ పోరులు ఉన్నా కార్యకర్తల బలంతోనే అన్ని సమస్యలు తట్టుకొని నిలబడుతుందని కాంగ్రెస్ పార్టీకి ఇవన్నీ టీ కప్పులో తుఫాను లాంటివేనని కరడు గట్టిన కాంగ్రెస్‌వాదులు చెప్పుకొస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు హాత్ సే హాత్ జోడో కార్యక్రమంలోలైనా విభేదాలను పక్కన పెట్టి పార్టీ మనుగడ కోసం ఒకరికొకరు హాత్ సే హాత్ జోడించి విభేదాలు లేని పార్టీ కాంగ్రెస్ పార్టీ అని మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, ఓటర్లకు మనోధైర్యం కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆ పార్టీ అభిమానులు అభిప్రాయపడుతున్నారు.

# వాట్సాప్ సమాచారంతో సైనికుల్లా పనిచేయాలి

**ముస్తాబాద్, ప్రభాతవార్త :**
మండలంలో కాంగ్రెస్ పార్టీ బలీయంగా ఉంది. చిన్న చిన్న విషయాలను పట్టించుకోకుండా పార్టీ బలోపేతానికి కృషిచేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆది శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మండలంలో పార్టీ పరిస్థితిని గమనించిన జిల్లా అధ్యక్షుడు కార్యకర్తలను నాయకులను ఉద్దేశించి మాటా్లడుతూ ముందున్నది ఎలక్షన్ కాలం కావున ప్రతీ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త చావోరేవో అన్నట్లుగా పార్టీకోసం సైనికుల్లా కష్టపడాలన్నారు. మండల అధ్యక్షుడు వాట్సాప్‌లో పార్టీ కార్యక్రమ సమాచారం చేరవేయగానే ఆ సమాచారాన్ని రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ చెప్పినట్లుగానే భావించాలని కార్యకర్తలకు సూచించారు. కలిసికట్టుగా పనిచేస్తేనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని తెలిపారు.



# ఘనంగా మల్లికార్జునస్వామి కళ్యాణం

**చందుర్తి, ప్రభాతవార్త :**
చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామలో గౌడ సంఘం ఆధ్వర్యంలో శ్రీమల్లికార్జునస్వామివారి కళ్యాణాన్ని ఆదివారం నిర్వహించారు. బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్‌రెడ్డి, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు, జడ్పీటీసీ నాగం కుమార్, నాగం భూమయ్య, ఎంపిపిలు బైరగోని లావణ్య-రమేష్, జవ్వాజి రేవతి-గణేష్, సింగిల్విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్,



సర్పంచులు లింగంపెల్లి కరుణాకర్, చిలుక అంజిబాబు, జలపతి, కల్పన-నరేష్, మార్కెట్ కమిటీ అధ్యక్షులు ఏనుగుల శ్రీనివాస్, వర్దినేని నాగేశ్వరరావు, మాజీ ఏఎంసి చైర్మన్ దప్పుల అశోక్, ఎంపిటిసి మాదాసు వేణు, కొండ ఆంజనేయులు, పూల్ సింగ్, బొడిగె అనిల్, బద్దం మహేందర్, కల్లెడ శంకర్, రాజయ్య, తదితరులు స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు.

# నూతన కార్యవర్గం ఎన్నిక

**తంగళపల్లి, ప్రభాతవార్త :**
తంగళపల్లి మండల కేంద్రంలో గంగపుత్ర సంఘం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో గంగపుత్ర సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గంగపుత్ర సంఘం అధ్యక్షులుగా ఇటికల రాజనర్సు, ఉపాధ్యక్షులుగా ఇటికల శ్రీనివాస్, ఇటికల అశోక్, ప్రధాన కార్యదర్శిగా ఇటికల మల్లేశం, క్యాషియర్‌గా ఇటికల దేవరాజులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గంగపుత్ర సంఘం బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.






# బీఆర్ అంబేద్కర్ పరీక్షల పరిశీలన



**ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి5 ప్రభాతవార్త :**
డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విద్యాలయం పరీక్షలను ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల సుబేదారి హనుమకొండలో జరుగుతున్న బీఎల్ఐసీ పరీక్షలను డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విశ్వవిద్యాలయం అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ బి.శ్రీనివాస్ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేశారు.

# కేయూ ఫ్రీ ఆడిట్ అధికారిగా కిష్టయ్య

**వేద్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి5 ప్రభాతవార్త :**



కేయూ ఫ్రీ ఆడిట్ సహాయక రిజిస్ట్రార్‌గా ఎస్.కిష్టయ్యను నియమిస్తూ కేయూ రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు ఉత్తర్వులు జారీచేశారు. పబ్లికేషన్స్ సెల్ సంచాలకులు కూడా కిష్టయ్య అదనపు బాధ్యతలు నిర్వహిస్తారని ఉత్తర్వులో పేర్కొన్నారు. యూనివర్శిటీ ఆర్ట్స్ కళాశాల నుంచి కేయూ క్యాంపస్ కు బదిలీ పై వచ్చిన కిష్టయ్యను పలువురు అధ్యాపకులు, అధ్యాపకేతరలు అభినందించారు.

# బంజారా సేవా సంఘం కమిటీకి సన్మానం



**ముస్తాబాద్, ప్రభాతవార్త :**
ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఆజ్మీర రాజు నాయక్(ఎల్లారెడ్డిపేట్), ప్రధాన కార్యదర్శిగా గుగులోత్ నరేష్ నాయక్(రుద్రంగి), ఉపాధ్యక్షునిగా భూక్యా గురుబాబు(ముస్తాబాద్), వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గుగులోతు తిరుపతి నాయక్(చందుర్తి), గౌరవ అధ్యక్షుడిగా బానోత్ గోపినాయక్(గంభీరావుపేట), తదితరులను జిల్లా కమిటీని నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న సందర్భంగా సిరిసిల్ల జిల్లా క్యాంపు ఆఫీసులో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం కమిటీ సభ్యులకు జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య అభినందనలు తెలిపి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా కమిటీ తరపున జడ్పీ చైర్‌పర్సన్‌కు బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడికి ధన్యవాదాలు తెలిపారు.

# రెడ్డి కార్పొరేషన్ సాధనకై ప్రతి రెడ్డి సోదరుడు ఉద్యమించాలి

**నల్లబెల్లి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**



రెడ్డి సామాజిక వర్గానికి చెందిన నిరుపేదలకు ఆర్థిక చేయూతనందించేందుకు రెడ్డి కార్పొరేషన్ సాధనకై ప్రతి రెడ్డి సోదరుడు ఉద్యమించాలని ఆ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి చిట్యాల తిరుపతిరెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని రెడ్డి సంక్షేమ సంఘం 9వ వార్షికోత్సవ మహాసభ మండల అధ్యక్షుడు మల్లాడి జైపాల్‌రెడ్డి అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న తిరుపతిరెడ్డి మాట్లాడుతూ రెడ్డిలు ఐక్యంగా ఉండి కేంద్ర ప్రభుత్వం నుండి ఈడబ్ల్యూఎస్ పథకాన్ని సాధించినప్పటికి అది రెడ్డి కుటుంబాలకు అందుబాటులో లేకపోవడం బాదాకరమన్నారు. ఓసీ రిజర్వేషన్ సాధనకై, రెడ్డి కార్పొరేషన్ నాధనకై ప్రతి రెడ్డి ఉద్యమించాలని ఆయన కోరారు. ఉద్యమాల తోనే మన సమస్యలకు పరిష్కారం దొరకుతుందని ఆయన పేర్కొన్నారు. అగ్రవర్ణాల్లోని నిరుపేదలు దుర్భర జీవితం అనుభవిస్తున్న సంఘటనలు తరుచు చూస్తున్నామని అలాంటి పరిస్థితిల్లో ఉన్న అగ్రవర్ణాల పేదలకు రిజర్వేషన్ రాకపోవడం బాదాకరమన్నారు. ఇప్పటికైనా ఏకతాటిపై ప్రతి రెడ్డి ఉద్యమించి కార్పొరేషన్ సాధనకు నడూం భిగించి ముందుకు రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం కార్యదర్శి ఇట్టె కృష్ణారెడ్డి, కోశాదికారి రేవూరి నర్సింహారెడ్డి, గౌరవ అధ్యక్షులు కాసర్ల నర్సింహారెడ్డి, సలహాదారు అబ్బు జైపాల్‌రెడ్డి, మైపాల్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులు గణపతిరెడ్డి, రాజిరెడ్డి, సంపత్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, కొమురారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, మండలంలోని అన్ని గ్రామాల రెడ్డి సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఐదవ రోజు కొనసాగిన రైస్‌మిల్ వర్కర్ల సమ్మె

**నర్సంపేట, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**

పట్టణంలోని రైస్ మిల్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వేతనాల పెంపు కోసం జరుగుతున్న ఐదవ రోజు సమ్మె సందర్భంగా నర్సంపేటలోని అంగడి సెంటర్లో కార్మికులతో జరిగిన జనరల్ బాడీలో మాట్లాడుతూ నర్సంపేట డివిజన్ రైస్‌మిల్ గుమస్తాల సంఘం యూనియన్ అధ్యక్షులు పేరం బాబురావు మాట్లాడుతూ గత ఐదు రోజులుగా వేతనాల పెంపు కోసం నర్సంపేట డివిజన్ రైస్‌మిల్స్ డ్రైవర్స్, వర్కర్స్ సమ్మె చేశారు. యజమాన్యాలకు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరి స్తున్నారన్నారు. కార్మికు ఐక్యతతో ఎన్ని సమస్యలు ఎదురైనా ఎదుర్కొని మన వేతనాల పెంపుని విజయవంత చేసుకోవాల్సిన బాద్యత కార్మికులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గుమస్తాల సంఘం డివిజన్ అధ్యక్షులు కోరె కుమారస్వామి, సంఘం నాయకులు దార సతీష్, పోశాల మధు, వెంగళ సదానందం, కొల్లాపురం రాజేషన తదితరులు సంఘీభావం తెలిపారు.



# పుట్టిన ఊరి రుణం తీర్చుకుంటాం



**నల్లబెల్లి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**

తన పుట్టిన ఊరిని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి రుణం తీర్చుకుంటామని నల్లబెల్లి ఎంపిపి ఊడ్గుల సునిత ప్రవీణ్‌గౌడ్ దంప తులు పేర్కొన్నారు. మండలంలోని బోల్లోనిపల్లి గ్రామం నుండి ముచ్చి ంపులకు వెళ్లే ప్రధాన రహదారికి బీటీ రోడ్డు మంజూరి కాగా ఆ పనులను త్వరలో ప్రారంభించి పూర్తి చేస్తామని ఎంపిపి పేర్కొన్నారు. అనంతరం వారు మాట్లా డుతూ గిరిజనాభివృద్ధి సంస్థ నుండి 72లక్షల నిధులను మంజూరి చేసిన నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శ న్‌రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలి పారు. త్వరలోనే టెండర్ ప్రక్రియ మొదలు అవుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నట్లు వారు పేర్కొన్నారు. ప్రగామ ప్రజల ఆశీర్వదంతో ఎంపి టిసిగా గెలుపొంది ఎంపిగా బాధ్య తలు చేపట్టామని గెలిచిన నాటి నుండి చేస్తున్న కృషి ఫలితమే ఈ బీటీ రోడ్డు మంజూరి అన్నారు. చిర కాలంగా ఎదురు చూస్తున్న గ్రామ ప్రజలకు రోడ్డు మంజూరి కావ డంతో ముచ్చింపుల గ్రామ ప్రజలు రాజకీయాలకు అతీతంగా హర్షం వ్యక్తం చేశారని వారు తెలిపారు. అతి తొందరలోనే గ్రామంలోని మిగిలి ఉన్న సీసీ రోడ్డు పనులను ఎమ్మెల్యే ద్వారా మంజూరి చేయించి అన్ని విధాలుగా గ్రామాన్ని ఆదర్శంగా తీర్చి దిద్ది ఉన్న ఊరి రుణం తీర్చుకుంటామని ఎంపిపి దంపతులు పేర్కొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**నెక్కొండ, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**

అప్పల్‌రావుపేట గ్రామంలోని ప్రాథమిక పాఠశాల 2000-2001లో ఏడవ తరగతి విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించుకున్నారు. ముఖ్య అతిథిలుగా సర్పంచ్ వడ్డె రజిత, సురేష్‌లు పాల్గొన్నారు. చాలా సంవత్సరాల తరువాత కలుసుకున్న విద్యార్థులు ఒకరినొకరు అప్యాయంగా పలకరించుకున్నారు. తమకు విద్యాబుద్దులు నేర్పిన ఉపాధ్యాయులను సత్కరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాల విద్య జీవితంలో మధురానుభూతన్నారు. విద్యార్థులు మంచి రంగాల్లో స్థిరపడాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు రామకృష్ణ, విద్యాసాగర్, రామానుజాచారి, శ్రీలక్ష్మి, అటేండర్ కోర్నెల్, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి బియ్యం సహాయం

**నల్లబెల్లి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**




మండల కేంద్రానికి చెందిన ఆర్టీసి డ్రైవర్ ఎండి.మాషిక్ తల్లి ఇక్బాల్‌ది ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబానికి నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి జడ్పిటిసి, జడ్పిఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్‌రెడ్డి దంపతుల ఆదేశానుసారం పిఎసిఎస్ డైరెక్టర్ బత్తిని మహేష్ ఆదివారం 50 కిలోల బియ్యాన్ని మృతురాలి కుటుంబానికి అందజేశారు. అనంతరం ఆ కుటుంబానికి ప్రగాడ సానుభూతిని తెలియజేశారు. వీరి వెంట స్థానికులు కృష్ణ, సర్దామ్, అహ్మద్, విక్కి, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.




## పాపయ్యపేటలో మెగా రక్తదాన శిబిరం



**చెన్నారావుపేట, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త**

మండలంలోని పాపయ్యపేట గ్రామంలో ఆదివారం మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. సన్నిఅన్న యువసేనా ఫౌండర్ మాదిరాజు సాయిరతన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిబిరానికి యువకుల నుండి తగిన స్పందన లభించింది. యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు. అలాగే ఆరోగ్య శిబిరంతో పాటు అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు.

**యువకులు సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలి....**

యువతీ యువకులు విద్యార్థులు సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని నర్సంపేట ఏసీపీ సంపత్‌రావు అన్నారు. ఈ శిబిరంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏసీపీ యువకులను ఉద్దేశించి మాట్లాడారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. అన్ని దానాల్లో రక్తదానం ఎంతో విలువైందన్నారు. రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలువాలన్నారు. కాగా గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టిన నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ తోట మహేందర్, యూత్ అధ్యక్షులు మదూరి అఖిల్‌గౌడ్, గ్రామ సర్పంచ్ ఉప్పరి లక్ష్మి, ఎంపిటిసి మొగిళి రమ, ఉపసర్పంచ్ మేడి వెంకటేశ్వర్లు, సొసైటి డైరెక్టర్ మజ్జిగ రాంబాబు, గుడ్‌షెఫర్డ్ ప్రిన్సిపాల్ శ్రావణ్‌కుమార్, మాదూరి బుచ్చిరాములు, రామకృష్ణగౌడ్, కత్తి స్వామిగౌడ్, జాటోతు యాకుబ్ తదితరులు ఉన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మున్సిపల్ ఛైర్మన్




**నర్సంపేట, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**

పట్టణంలోని రెండో వార్డుకు చెందిన గులాపురం రాజశేఖర్ మృతి చెందగా మృతుని కుటుంబాన్ని మున్సిపల్ ఛైర్మన్ గుంటి రజిని కిషన్ పరామర్శించి ఐదు వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. పరామర్శించిన వారిలో స్థానిక కౌన్సిలర్లు జుర్రు రాజు, మున్సిపాలిటి ఫ్లోర్‌లీడర్ మినుముల రాజు, ఒకటో వార్డు కౌన్సిలర్ దేవుడు తిరుమల, సదానందం, మూడో వార్డు కౌన్సిలర్ లునావత్ కవిత, వీరన్న, నాల్గో వార్డు కౌన్సిలర్ శీలం రాంబాబు, 12వ వార్డు కౌన్సిలర్ మహమ్మద్ పాషా పూలమాల వేసి ప్రార్థీవ దేహానికి నివాళ్లర్పించారు. అదేవిధంగా వారి కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఎమ్మెల్యే పెద్ది వారి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని తెలిపారు. వారి వెంట నాల్గో వార్డు స్థానిక టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రంగాపురంలో స్పోర్ట్స్ పాఠశాలను మంజూరు చేయాలి

### పీఆర్టీయుటిఎస్ అసోసియేట్ అధ్యక్షులు మానేశ్వర్ రావు



**ములుగు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :**
తాడ్వాయి మండలంలోని రంగాపురం ఏఎహ్ఎస్ పాఠశాల స్థానంలో జిల్లా స్థాయి స్పోర్ట్స్ పాఠశాలను మంజూరీ చేయాలని పీఆర్టీ యుటిఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పాయం మానేశ్వర్ రావు అన్నారు. మండలంలోని రంగాపురం గ్రామంలో యువజనులు, గ్రామ పెద్దల సమక్షంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని పాఠశాల పరిస్థితిని, విద్యార్థుల పరిస్థితి గురించి మాట్లాడారు. ఈ సందర్భంగా మానేశ్వర్ రావు మాట్లాడుతూ రంగాపురం గ్రామంలో ఉన్న ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో ఏహెచ్ఎస్ పాఠశాలలో ఒకప్పుడు 15 మంది ఉపాధ్యాయులు, ఒక గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు, 600 మంది విద్యార్థులు ఉండే వారని తెలిపారు. జిల్లాల పునర్విభజన జరిగాక 550 మంది భద్రాద్రి కొత్తగూడం జిల్లా విద్యార్థులు కావడంతో అందరు టీసీ తీసుకొని వెళ్లిపోయారని, టీచర్‌లు డిప్యూటేషన్ పై వివిధ ప్రాంతాలలో పనిచేస్తున్నారని మానేశ్వర్ రావు పేర్కొన్నారు. ప్రస్తుతం పాఠశాలలో చత్తీస్‌ఘడ్ నుండి వలసవాదుల పిల్లలు 30 మంది మాత్రమే చదవుతున్నారని, ఈ పాఠశాలలో స్పోర్ట్ పాఠశాల ఏర్పాటు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఇక్కడ పరిసరాలు ఆహ్లాదకంగా ఉంటాయని, భవనాలు వినియోగంలోకి వస్తాయని అన్నారు. అదేవిధంగా ఇక్కడ ఉన్నటువంటి ఏహెచ్ఎస్ ను తాడ్వాయి మండలానికి తరలించినట్లయితే మండలంలో ఏహెచ్ఎస్ బాలికల ఉన్నత పాఠశాల వినియోగించుకున్నట్లయితే ఏహెచ్ఎస్ బాలుర పాఠశాల గిరిజనులకు సద్వినియోగం చేసుకునే అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. గత కొంత కాలంగా మూతబడి ఉన్నటువంటి ఏహెచ్ఎస్ రంగాపురం పాఠశాల పరిస్థితిని అధికారుల దృష్టికి తీసుకెళతానననిన మానేశ్వర్ రావు పేర్కొన్నారు. ఈ సమావేశంలో గ్రామస్థులు ఇర్ప వెంకటేశ్, సమ్మయ్య, ముత్తయ్య, పుల్లం, ఎల్లయ్య, రామకృష్ణ, సురేష్, శ్రీను, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగట్టడమే హాత్ సే హాత్ జోడో యాత్ర లక్ష్యం

### - హాత్ సే హాత్ జోడో యాత్రను విజయవంతం చేయాలి
### - విలేకరుల సమావేశంలో ములుగు ఎమ్మెల్యే సీతక్క



**ములుగు టౌన్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**
ములుగు జిల్లా మేడారం నుండి నేడు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేపట్టే హాత్ సే హాత్ జోడో యాత్రను విజయవంతం చేయాలని ములుగు ఎమ్మెల్యే దనసరి సీతక్క అన్నారు. జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లు రవి, టీపీసీసీ నాయకులు, మీడియా ఇంచార్జీ చామల కిరణ్ రెడ్డి, కేంద్ర మాజీ మంత్రి పోరిక బలరాం నాయక్, మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, పెద్దపెల్లి మాజీ ఎమ్మెల్యే చింతకుంట్ల విజయ రమణారావు, టీపీసీసీ సభ్యులు, భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ గండ్ర సత్య నారాయణరావులు పాల్గొనగా ఈ సందర్భంగా ములుగు ఎమ్మెల్యే సీతక్క మాట్లాడుతూ జిల్లాలోని మేడారం నుండి టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి హాత్ సే హాత్ జోడో యాత్ర చేపట్టనున్నారని, ఈ యాత్రలో ఇంటింటికి వెళ్లి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెల్లడమే ప్రధాన ధ్యేయంగా యాత్ర సాగుతుందని అన్నారు. కాంగ్రెస్ హయాంలో అన్ని వర్గాలకు జరిగిన లబ్ధి గురించి వివరించి, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపుకు ప్రజల మద్దతు టీపీసీసీ అధ్యక్షులు కూడగడుతున్నారని, రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర ముఖ్య ఉద్దేశాన్ని వివరిస్తూ రాష్ట్రంలో ధరణి పోర్టల్ ద్వారా రైతులు ఎదుర్కొంటున్న సమస్యల సాధనకై కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని అన్నారు. హాత్ సే హాత్ జోడో యాత్రలో సకల జనులు, కార్మికులు కర్షకులు, యువత మహిళలు, అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కిసాన్ సెల్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపెల్లి రాజేందర్ గౌడ్, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# కళాకారుల కమిటీ ములుగు జిల్లా అధ్యక్షుడిగా గోల్కొండ బుచ్చన్న




**ములుగు టౌన్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**
ములుగు జిల్లా కళాకారుల కమిటీ అధ్యక్షులుగా గోల్కొండ బుచ్చన్న, ఉపాధ్యక్షులుగా అజ్మీరా వెంకట్రాం, ప్రధాన కార్యదర్శిగా వావిలాల రాంబాబు, కోశాధికారిగా ఐలి నాగరాజు, ప్రచార కార్యదర్శులుగా రాగుల శంకర్, మోతె రమేష్, సహాయ కార్యదర్శులుగా పారనందుల ఈశ్వర్ ప్రసాద్, చుంచు రాజేందర్, గౌరవ సలహాదారులుగా రామంచి రాణా ప్రతాప్, పోరిక శ్యామల్, ఎండీ రహీమోద్దీన్, మెజీషియన్ మార్త రవి, బుసిగొండ రవిందర్, సోమ వెంకటస్వామిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# నూతన రైస్‌మిల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న కుడుముల

**మంగపేట ఫిబ్రవరి5, ప్రభాతవార్త,**
నూతన రైస్‌మిల్లు ప్రారంభోత్సవంలో పాల్గొని ములుగు మండల పార్టీ అధ్యక్షులు బాధం ప్రవీణ్‌కు శుభాకాంక్షలు తెలిపారు మంగపేట మండల బిఆర్ఎస్ అధ్యక్షులు కుడుముల లక్ష్మీనారాయణ. ములుగు జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు బాధం ప్రవీణ్ నూతనంగా రైస్ మిల్లును నిర్మించడంతో దాని ప్రారంభోత్సవానికి ఆదివారం మంగపేట మండలం నుండి నాయకులు పెద్ద ఎత్తున తరలి వెళ్ళారు. ఈకార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజూయాదవ్, పోలిన హరిబాబు, ఎడ్లపల్లి నర్సింహారావు, మలికంఠ శంకర్, కటికనేని సత్యనారాయణ, కన్నాయిగూడెం బిఆర్ఎస్ అధ్యక్షులు సుబ్బుల సమ్మయ్య, కావేరి చిన్ని క్రిష్ణ, సర్పంచ్ నారాయణ, నర్రా శ్రీధర్, కర్రి శ్యామ్‌బాబు, చల్లగురుగుల తిరుపతి, ఎర్రంఎట్టి రామక్రిష్ణ, చదలవాడ సాంబశివరావు, కర్రి శ్రీను, సాయన్న, పేరయ్య, మండల సోషల్ మీడియా ఇంచార్జి గుడివాడ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# వాలీబాల్ క్రీడల్లో గెలిచిన క్రీడాకారులకు బహుమతుల ప్రదానం



**ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త:**
ఏటూరునాగారం కొండయి గ్రామం రాజీవ్ యూత్, గోవిందులరాజ్ యూత్ సారలమ్మ పూజారుల ఆధ్వర్యంలో ములుగు జిల్లా, భద్రాచలం రేండ్ జట్టులు వాలీబాల్ క్రీడాకారులు టోర్నమెంట్‌లో గెలిచిన మొదటి క్రీడాకారులకు బహుమతిని ములుగు జిల్లా బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కాకులమర్రి లక్ష్మీనరసింహారావు రూ.15,116 ఆధ్వర్యంలో కాకులమర్రి భాస్కర్‌బాబు, తాడూరి రఘు, మెరుగు వెంకటేశ్వర్లు, ఖలీల్, ముస్తఫా, చిప్ప నాగరాజు, రూ.15116 అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామప్రజలు, క్రీడాకారులు, సారలమ్మ పూజారులు లక్ష్మణ్‌బాబుకి అభినందనలు తెలియజేశారు.

# ములుగు వార్త

## ఎరుకుల క్రాంతికి ఎమ్మార్పీఎస్ అశ్రు నివాళి

### క్రాంతి మృతి దళితులకు తీరని లోటు
### ఎంఎస్పీ నాయకులు జన్నురవి మాదిగ
### ఎరుకుల హక్కల పోరాట సమితి అధ్యక్షులు శంకర్
### ఎమ్మార్పీఎస్ నాయకులు నెమలి నర్సయ్య మాదిగ



**ములుగు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :**
ఆలిండియా ఎరుకల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు కేతిరి క్రాంతి కుమార్ కు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అశ్రునివాళి అర్పించారు. రేగొండ మండలంలో కారులో నిద్రిస్తూ అకాల మరణం చెందిన క్రాంతి కుమార్ భౌతిక కాయానికి ఎంఎస్పి ములుగు జిల్లా అధ్యక్షులు జన్ను రవి మాదిగ, మాదిగ దండోర జాతీయ సీనియర్ నాయకులు నెమలి నర్సయ్య మాదిగ, ఆలిండియా ఎరుకల హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పెరెల్లి శంకర్, తెలంగాణ ఎరుకల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు లోకిని రాజు, ములుగు జిల్లా సాధన సమితి అధ్యక్షులు ముంజాల భిక్షపతిలు పూలమాల వేసి నివాళులర్పించి, కుటంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ములుగు, భూపాలపల్లి జిల్లాలలో రెండు సార్లు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ పరిరక్షణ సమితి మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో జరిగినటువంటి దళిత గిరిజన సింహ గర్జన సభను విజయవంతం చేయుటలో ఆయన ఎంతో కృషి చేశాడని అన్నారు. ఈ నెల 14 న ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఎస్సీ ఎస్టీలు ఐక్యంగా జరిపే సంతాప సభను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఎరుకల హక్కుల పోరాట సమితి అనుబంధ సంఘం ఏఐఈహెచ్ఈఎఫ్ ఉద్యోగుల సమాఖ్య జాతీయ ఉపాధ్యక్షురాలు కూరాకుల సమ్మయ్య, ఆలిండియా ఎరుకుల హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పెరెల్లి శంకర్, రాష్ట్ర ప్రధానకార్యదర్శి దేవరాయ సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి పాదయాత్రను విజయవంతం చేయండి

### ఎంపిటీసీ గుడ్ల శ్రీలత దేవేందర్



**ఏటూర్‌నాగారం, ఫిబ్రవరి 05, ప్రభాతవార్త:**
టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి తలపెట్టిన 'హాత్ సే హాత్' జోడో పాదయాత్ర నేడు గిరిజనుల ఆరాధ్య దైవమైన శ్రీ సమక్క, సారలమ్మ అమ్మవార్ల సన్నిధి నుంచి ఉదయం 9.గంటకు ప్రారంభం అవుతుందని, ఇట్టి పాదయాత్రకు ములుగు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కార్యకర్తలు, ప్రజలు, విద్యార్థులు, ప్రజాసంఘాల నాయకులు, కార్మికులు, యువకులు, పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని ఏటూర్‌నాగారం ఎంపిటీసీ గుడ్ల శ్రీలత దేవేంధర్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర స్పూర్తితో రేవంత్ రెడ్డి ఈ పాదయాత్ర నిర్వహిస్తున్నారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి ఈ పాదయాత్ర దోహదపడుతుందని ఈ సందర్భంగా వారు తెలిపారు.

# కన్నులపండువగా సీతారాముల దర్శనం

**జనగామ కల్చరల్, ఫిబ్రవరి5 (ప్రభాతవార్త) :** జిల్లాకేంద్రంలోని హన్మకొండ రోడ్ శ్రీరాంనగర్ కాలనీ శ్రీ అభయాంజనేయస్వామి దేవాలయంలో గత బుధవారం ప్రతిష్ఠితమైన శ్రీ సీతారామచంద్రస్వామి వారికి ఆదివారం మాఘ పౌర్ణమి సందర్భంగా ప్రధానార్చకులు జ్యోతిష్య శిరోమణి, రత్న, మహర్షి డాక్టర్ మోహనకృష్ణ భార్గవ నిర్వహణలో పంచామృత, ఫలరస, పంచసూక్త అభిషేకాలను ఎంతో వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా విశేష అలంకరణతో భక్తులకు స్వామివారు దర్శనమిచ్చారు. అనంతరం రామ అష్టోత్తర శతనామావళి పూర్వక అర్చనలు జరిపారు.



సేవాకాల అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ జరిపారు. ఈసందర్భంగా అర్చకులు మాట్లాడుతూ మాఘమాసంలో వచ్చేపౌర్ణమి విశేషమైనదని, సీతారామచంద్రస్వామి వారికి అభిషేకం, ప్రత్యేకపూజలు నిర్వహించినట్లు తెలిపారు. జనగామ కేంద్రానికి దగ్గరలో హన్మకొండ ప్రధాన రహదారి వద్ద వెలసిన రామచంద్రస్వామివారి కృపతో యావత్ ప్రజలందరు సుఖశాంతులతో వర్ధిల్లాలని, భక్తులు స్వామిని దర్శించి అనుగ్రహాన్ని పొందుతున్నారని అన్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు గజ్జెల నర్సిరెడినడ, కందడి మల్లారెడ్డి, పాశం శ్రీశైలం, జక్కా ఉపేందర్‌రెడ్డి, యెలసాని కృష్ణమూర్తి, జక్కానర్సిరెడినడ, యాదగిరి, రాంరెడ్డి, సంజీవరెడ్డి, హనుమారెడ్డి, కుర్రెముల సత్యనారాయణ జివిలికపల్లి సత్యనారాయణ, మధుసూదన్, భక్తులు మహిళలు ఎల్గొన్నారు.

# సమస్యలతో విద్యార్థులు సతమతం

**-ముగ్గురు ఉపాధ్యాయులతో విద్యాబోధన**

**-6 నుంచి 10వ తరగతుల నిర్వహణ సాగెను**

**-మండల విద్యాధికారి దృష్టి పెట్టాలని ప్రజలు వినతి**

**కన్నాయిగూడెం (ప్రభాతవార్త):** కన్నాయిగూడెం మండల కేంద్రములో గూర్రేవుల హై స్కూల్‌లో సమస్యలు రాజ్యమేలు తున్నాయి. ఎవరు పట్టించుకోవడం లేదని, గ్రామస్తులు, విద్యార్థులు, తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఈ పాఠశాలలో 6 నుంచి 10వ తరగతి వరకు గదులు నడుస్తున్నాయి. ముగ్గురు ఉపాధ్యా యులు మాత్రమే పని చేస్తున్నారు. కానీ ఆరు సబ్జెక్టులను బోధించాలంటే మూడు సబ్జెక్టులె బోధించడం జరుగుతుందని విద్యార్థులు, తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మిగితా మూడు తెలుగు, ఇంగ్లీష్, గణితం సబ్జెక్టులను బోధించే వారే లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. 9, 10వ తరగతుల విద్యార్థులు విద్య సంవత్సరం కోల్పోవడం జరుగుతుందనే విమర్శలు వస్తున్నాయి. ఈ సమస్యపై హై స్కూల్ హెడ్మాస్టర్‌ను వివరణ కోరితే ఉపాధ్యాయుల కొరతను జిల్లా విద్యాదికారి దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారని తెలిపారు. ఇప్పటికైనా ఉపాధ్యాయుల కొరతను తీర్చాల సిందిగా గ్రామస్తులు కోరుతున్నారు.



# బాల్యవివాహాల నిర్మూలనకు కృషి చేయాలి

**చిల్పూర్, ఫిబ్రవరి5 (ప్రభాతవార్త) :** చిల్పూర్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవస్థానంలో ఆదివారం ఎఫ్ఎంఎం సాంఘిక సేవాసంస్థ గర్ల్స్ అడ్వకేసీ యాక్షన్(జీఏపి) కార్యక్రమంలో భాగంగా హాజరైన భక్తులకు బాల్య వివాహాలపైన, వాటి పరిణామాలపైన అవగాహనకల్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రవీందర్‌శర్మ పూజారి హాజరై మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో 18సంవత్సరాలలోపు బాలికలకు 21సంవత్సరాలలోపు అబ్బాయిలకు పెళ్లి జరిపించినట్లయితే అది బ్యాల వివాహం అని చట్టం చెబుతుందని, బాల్యవివాహాల నిరోధక చట్టం 2006చట్టప్రకారం ఎవరైనా బాల్యవివాహాలు జరిపినట్లయితే తగిన శిక్ష అనుభవించక తప్పదన్నారు. బాల్యవివాహాలను నిరోధించడానికి తల్లిదండ్రులలో, సమాజంలో ఆలోచన రీతిలో మార్పుతోపాటు అవగాహన



అనేది ఎంతో అవసరం అన్నారు. ప్రచార కార్యక్రమాల ద్వారా మాత్రమే వీటిని నిరోధించగలుగుతామన్నారు. ఎవరైనా బాల్యవివాహాలను ప్రోత్సహించినా జరపాలని ఆలోచన చేసినా చైల్డ్‌లైన్ 1098, పోలీస్100గాని సమాచారం ఇచ్చి బాల్యవివాహాల నిరోధంలో భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో ఎఫ్ఎంఎం సాఘింక సేవాసమితి గర్ల్స్ అడ్వకేట్స్ యాక్షన్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ బత్తుల కరుణ, ప్రాజెక్టు అధికారి ఎర్ర శ్రీకాంత్, ఆలయ సిబ్బంది రమేష్ పాల్గొన్నారు.

# లక్ష్మీనర్సింహ స్వామి, చెంచు లక్ష్మిల కళ్యాణ వేడుకలు



**కురవి, ఫిబ్రవరి 05, (ప్రభాతవార్త):** పూర్వకాలం నుండి ప్రతి సంవత్సరం మాఘ పౌర్ణమి సందర్భంగా మండలంలోని నేరడ గ్రామంలో వెలసిన లక్ష్మీనర్సింహ స్వామి, చెంచు లక్ష్మిల కళ్యాణ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం కళ్యాణ వేడుకలను పురస్కరించుకొని మాదూరు యాకయ్య, స్వరూప, నీలం నాగరాజు నిర్మల దంపతులు నూతన వస్త్రాలు, పురోహితులు సుధాకర్ శాస్త్రి దంపతులు లక్ష్మి నర్సింహస్వామి దంపతులకు వెండి కుందులు, బాల్నే మృత్యుంజయ దేవకమ్మ పూలదండలను సమర్పించారు. దీంతో ఆ ప్రాంతమంతా భక్తులతో కిటకిటలాడుతూ పరిసర ప్రాంతాలలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో కొలిపాక అబ్బయ్య, వేమిశెట్టి రమణ, బాల్నే సుమన్, భిక్షం, గ్రామ పంచాయితీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా వేంకటేశ్వరస్వామి, మల్లికార్జునస్వామి వారల కళ్యాణం

**పాలకుర్తి, ఫిబ్రవరి5 (ప్రభాతవార్త) :**



మండలంలోని ఎల్లరాయిని తొర్రూరు గ్రామంలో ఉన్న గుట్టపై శ్రీవేంకటేశ్వరస్వామి, మల్లికార్జునస్వామివారల కళ్యాణ మహోత్సవం కన్నుల పండువగా, కమనీయంగా ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రతియేటా మాఘ శుద్ధ పౌర్ణమి రోజున గ్రామపంచాయతీ పాలకవర్గం దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో సంయుక్తంగా స్వామివారల కళ్యాణ మహోత్సవం పండితుడు రఘు జరిపించారు. భక్తులు మల్లికార్జునస్వామి వారికి పట్నాలువేసి మొక్కులు చెల్లించారు. గుట్టకింది భాగంలో ఉన్న ఎల్లమ్మ తల్లికి గ్రామస్తులు బోనాలతో తరలివచ్చి మొక్కులు చెల్లించారు. ఈసందర్భంగా గ్రామసర్పంచ్ నాయిని మల్లారెడ్డి మాట్లాడుతూ ప్రతియేటా గ్రామస్తుల సహకారంతో వేంకటేశ్వరస్వామి మల్లికార్జునస్వామి వారల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహిస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు జెర్సీలను పంపిణీ చేసిన నర్సింహారెడ్డి

**స్టేషన్‌ఘన్‌పూర్, ఫిబ్రవరి5 (ప్రభాతవార్త) :**



మండలంలోని చాగల్లు గ్రామంలో యంగ్‌స్టార్ యూత్ కబడ్డీ క్రీడాకారులకు జెర్సీలను చిల్పూర్ గుట్ట మాజీ చైర్మన్ ఇనుగాల నరసింహారెడ్డి ఆదివారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్సాహవంతులైన కబడ్డీ క్రీడాకారులకు జెర్సీలు లేక రెండుసంవత్సరాల నుంచి కబడ్డీ ఆడలేకపోతున్న వారి ఇబ్బందులు చూడలేక క్రీడాకారులను ప్రోత్సహించాలనే తపనతో తనవంతు సహకారం అందించడం జరిగిందన్నారు. జనగామ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు గాండ్ల మల్లికార్జున్, జిల్లా సెక్రటరీ మారపాక రాజయ్య, న్యాయవాది కనకం రమేష్ మాట్లాడుతూ యువత సన్మార్గంలో నడిచి మంచి భవిష్యత్‌కు బాటలు వేసుకోవడం ఒక క్రీడల ద్వారానే సాధ్యమవుతుందన్నారు. క్రీడాకారులను ప్రోత్సహిస్తూ సహృదయంతో జెర్సీలు అందచేసిన నర్సింహారెడ్డికి వారు కృతజ్ఞతలు తెలియచేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కనకం స్వరూప గణేష్, జిల్లానాయకులు మాదిరెడ్డి రాఘవరెడ్డి, ఆకుల నరసింగం, సీనియర్ కబడ్డీ క్రీడాకారులు చాతబోయిన లక్ష్మీనారాయణ, అన్నెపు ఐలయ్య, బాస్కుల యాదగిరి, ఎల్లయ్య, నాగరాజు, కనకం జయసూర్య, సుమన్, చేపూరి కుమారస్వామి పాల్గొన్నారు.

# అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ

**- ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య**

**జఫర్‌గడ్, ఫిబ్రవరి5 (ప్రభాతవార్త) :** గ్రామాల అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అన్నారు. ఆదివారం జఫర్‌గడ్ మండలంలోని ఓబులాపూర్ గ్రామంలో రూ.5లోలతో ఎమ్మెల్యే సీడీఎఫ్ నిధుల నుంచి నూతనంగా నిర్మించనున్న సీసీరోడ్డు నిర్మాణానికి అదేవిధంగా సీడీఎఫ్ నిధుల నుంచి రూ.5లక్షలతో చేపట్టిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల మరమ్మతు పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం గ్రామసర్పంచ్ గర్లపాటి నీరజరెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పల్లెప్రగతి అనే వినూత్నమైన కార్యక్రమం ప్రవేశపెట్టి



పల్లెప్రగతి ద్వారా రాష్ట్రంలో ఉన్న 12769గ్రామపంచాయతీలకు నెలకు తలకొంటికి రూ.1632చొప్పున రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామపంచాయతీలకు రూ.256కోట్లు మంజూరు చేసి నేరుగా గ్రామపంచాయతీల ఖాతాకే జమచేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలోనే ప్రతి గ్రామానికి నర్సరీ, వైకుంఠధామం, పల్లెప్రకృతివనం, సెగ్రిగేషన్‌షెడ్, డంపింగ్‌యార్డు, క్రీడాప్రాంగణం వంటి సదుపాయాలతోపాటు ట్రాక్టర్ ట్రాలీ, ట్యాంకర్ వంటి సదుపాయాలు కల్పించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒక అక్షయపాత్ర లెక్క ఏది అడిగితే అది ఇచ్చేవిధంగా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్న ఘనత కేసీఆర్‌కు దక్కుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ రడపాక సుదర్శన్, జడ్పీటీసీ బేబి శ్రీనివాస్, మార్కెట్ చైర్మన్ గుజ్జరి రాజు, వైస్ ఎంపీపీ కొడారి కనకయ్య, రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ శంకర్, పార్టీనాయకులు మహేందర్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ వరుణ్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణి చేసిన ఎమ్మెల్యే

**నర్సంపేట, ఫిబ్రవరి 5, (ప్రభాతవార్త)**



అనారోగ్యంతో బాధపడుతూ వైద్యం చేయించుకునే ఆర్థిక స్తోమత లేని ఎంతో మంది నిరుపేద ప్రజలకు సీఎం రిలీఫ్‌ఫండ్ వరంలా మారిందని ఆరోగ్యశ్రీ పథకంలో వర్తించని అనేక రోగాలకు సీఎం రిలీఫ్‌ఫండ్ ఎల్వోసీల ద్వారా వైద్య సేవలను పొందవచ్చని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి తెలిపారు. తాజాగా నల్లబెల్లి మండలం ముచ్చింపుల తండా గ్రామానికి చెందిన గుగులోతు శివ గణేష్‌కి రెండు లక్షలు, నర్సంపేట మున్సిపాలిటి పరిధిలో 10వ వార్డుకు చెందిన రాళ్లబండి కార్తికేకి రూ. 2లక్షల 50వేల విలువ చేసే సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు తన క్యాంపు కార్యాలయం నందు అందజేశారు. ప్రత్యేక చొరవత తీసుకొని సీఎం సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే పెద్దికి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వార్డు మెంబర్లు, పార్టీ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులకు రక్షణకవచంగా టిఎన్‌జివోస్ యూనియన్

**..సంఘాలతోనే ఉద్యోగుల సమస్యలకు పరిష్కారం**

**..వరంగల్ జిల్లా టిఎన్‌జివోస్ అధ్యక్షుడు గజ్జెల రాంకిషన్**



**వరంగల్ ప్రభాతవార్త ఫిబ్రవరి 05:** ఉద్యోగుల సమస్యల పరిష్కారం ఉద్యోగ సంఘాతోనే పరిష్కరింప బడుతాయని తెలంగాణా నాన్ గెజిటెడ్ అఫీషియల్స్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గజ్జెల రాంకిషన్ అన్నారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ టిఎన్‌జివోస్ శిశు సంక్షేమ శాఖ కార్యవర్గాన్ని ఎలక్షన్ అధికారి పాలకుర్తి సదానందం అధ్యక్షతన ఏకగ్రీవంగా ఎన్ను కోవడం జరిగిందని వారికి మందుగా శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్రంలోని ఉద్యోగులకు శిశు సంక్షేమ శాఖ యూనియన్ నాయకులు మందంజలో ఉండి నడిపించాలని వారకి రాష్ట్ర నాయకులు ఎప్పుడూ అందు బాటులో ఉంటారని అన్నారు. తెలంగాణ ఉధ్యమంలో కూడా శిశు సంక్షేమ శాఖ ఉద్యోగులు తమదైన శైలీలో ఉధ్యమంలో పాల్గొన్నారని గుర్తు చేశారు. బంగారు తెలంగాణలో ఉద్యోగుల సమస్యలతో పాటు తమకు రావాల్సి న హక్కుల కోసం సంక్షేమ పథకాలకోసం న్యాయ పోరాటానికి సైతం సిద్దంగా ఉండాలని అన్నారు. ఏకగ్రావంగా ఎన్నికైన నూతన కమిటీకి అధ్యక్షురాలుగా కె.ఆర్ రాజేశ్వరి, కార్యదర్శిగా వై.భగవత్, కోశాధి రారిగా సృజన, ఉపాధ్యాక్షులుగా కుమార్ స్వామి, కరీమున్నీసా భేగం, సహాయ కార్యదర్శులుగా ఎల్.రమా దేవి, ఎం.లద్మలత, ఆర్గనైజింగ్ కార్యదర్శి బి.కళ్యాణి, పబ్లిసిటీ కార్యదర్శిగా ఎ.లలిత, కార్యవర్గ సభ్యులుగా జి.భాగ్యమ్మ, ఎ.ఛాయాదేవి, డి.లికిత, ప్రియా, మంజుల, కె.శ్రీదేవి, ఎ.మాధవి ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గాజె వేణుగోపాల్, ఉపాధ్యాక్షులు గద్ద రాజు, మరళీ ధర్ రెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి ఇంద్రసేనా రెడ్డి, రమాదేవి, విధ్యా శాఖపురం కార్యదర్శి సోమయ్య, రాష్ట్ర నాయకులు కుమార స్వామి, మీర్జాభేగ్, గణేశ్, సృజన, లలిత, మంజుల, భవాణి, భాగ్య, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# యూత్‌ఫర్ సేవా ఆధ్వర్యంలో చిగురు కార్యక్రమం




**వరంగల్ ప్రభాతవార్త ఫిబ్రవరి 05:** యూత్‌ఫర్ సేవా (వై.ఎఫ్.ఎస్) ఆధ్వర్యంలో ఆధావారం నగరంలోని ఎల్.బి కాలేజిలో ప్రభుత్వ పాఠశాలల పిల్లలకు నిర్వహించిన చిగురు కార్యక్రమంకు 45 పాఠశాలలనుండి 950 మంది విధ్యార్థిని విధ్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానకి ముఖ్య అతిదిగా ప్రాశాంతి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డా.ప్రశాంతి, వై.ఎఫ్.ఎన్ జాతీయ కమిటి సభ్యులు అరుణ్మయి నాల్గొన్నారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల పిల్లలకు యూత్ ఫర్ సేవా ఆధ్వర్యంలో చెస్, రంగోళి, డ్రాయింగ్, డ్యాన్స్, సింగింగ్, రన్నింగ్,సైన్స్, యోడల్స్ తదితర పోటీలు నిర్వహించడం పిల్లలకు మానసకంగా ఉల్లాసంగా కలిగంయిచడం కాకుండా వారి నైపుణ్యాన్ని వెలికి తీసిన వారం అవుతామని అన్నారు. నేను కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకున్నాని కృషి పట్టుదన ఉంటే పాఠశాలలు ఏవనూ ఉన్నత శఖరాలు అదిరోహించ వచ్చని అనా కష్టపడి చదవి తను డాక్టర్ స్థాయికి ఎదిగానని అన్నారు.ఈ పోటీల్లో గెలిచిన ప్రతి ఒకక విధ్యార్థులకు బహమతులు ప్రదానం చేయడం జరిగిందని విధ్యార్థిని విధ్యార్థులకు స్కూల్ బ్యాగులు నోట్ బుక్స్ పంపిణీ చేయడం జరిగిందని వై.ఎఫ్.ఎన్ కోఆర్డినేటర్స్ నరెడ్ల ప్రవీణ్ రెడ్డి,పొలాస మల్లిఖార్జున్‌లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటి ప్రో:రమ, నిట్ ప్రొఫెసర్ శ్యామ్, సీనియర్ వాలంటరీస్ బూరం ప్రశాంత్, హర్షవర్ధన్, భరత్, చత్రపతి శివాజి, తరుణ్, అఖిల్, భగత్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించకపోవడం సిగ్గుచేటు

**నడికూడలో బీజేపి మండల కార్యవర్గ సమావేశం**



**నడికూడ,ప్రభాతవార్త:** నడికూడ మండలం ఏర్పడి ఇన్ని సంవ త్సరాలయినా కొత్త ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించకపోవడం సిగ్గుచేటని బీజేపి జాతీయ కౌన్సిల్ సభ్యులు మేకల రాజవీరు అన్నారు. నడికూడ మండల కేంద్రంలో బీజేపి పార్టీ మండల అద్యక్షుడు గోగుల రాజిరెడ్డి ఆద్వర్యంలో మండల కార్యవర్గ సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిదులుగా జాతీయ కౌన్సిల్ సభ్యుడు మేకల రాజవీరు హాజరయ్యారు.ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ.. రానున్న రోజుల్లో నడికూడ మండలంలో బీజేపి బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని పిలుపు నిచ్చారు. నడికూడ మండలం ఏర్పడి ఇన్ని సంవత్సరాలయినా కొత్త ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించకపోవడం సిగ్గుచేటని దీనిని రాష్ట్ర ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవాలన్నారు. అలాగే రా ష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు రైతులకు లక్ష రూపాలయల రుణ మాఫీ,దళితులకు మూడు ఎకరాల భూమి,ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్లు నిర్మాణం బీఆర్ఎస్ ప్రభుత్వం నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎమ్ జిల్లా ప్రధానకార్యదర్శి ఎరుకల దివాకర్,కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సింగవేని రవిందర్,బీజెపి నడికూడ మండల ప్రధాన కార్యదర్శి గోనెల కోటేశ్వర్, జిల్లా ఉపాద్యక్షులు ఇంద్రసేనారెడ్డి, మొర్రి మొగిళి, బుచ్చిరెడ్డి,ఆకుల రాజు నాయకులు,కార్యదర్శులు యాదగిరి, వెల్దండి శ్రీనివాస్, బీజెవైఎమ్ మండల అద్యక్షుడు తిప్పారపు సుదీర్,ప్రధాన కార్యదర్శి కృపాకర్,కిసాన్ మోర్చా మండల అద్యక్షుడు సాంబరెడ్డి, మదన్‌రెడ్డి, బూత్ అద్యక్షులు మేకల నరేష్, ముక్కెర అశోక్,సుదర్శన్ రెడ్డి, తిరుపతి, ముక్కెర రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన డిప్యూటీ మేయర్



**ప్రభాతవార్త, పోచమ్మమైదాన్** గ్రేటర్‌వరంగల్ లోని తూర్పు నియోజకవర్గం 23వ డివిజన్ మాజీ కార్పోరేటర్ యెలుగం శ్రీనివాస్ సోదరుని కుమార్తె వివాహ అనంతరం జరిగిన విందు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, ఉద్యమకారుడు నీలం రాజ్ కిషోర్, బీఆర్ఎస్ నాయకులు గోరంట్ల మనోహర్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యెలు గం చిన్న కొమురయ్య, స్థానిక పెద్దలు, పలువురు ప్రజా ప్రతినిదులు, పాల్గొన్నారు.

## వరంగల్ వార్త

### రైతులకు లేగ దూడలు పంపిణీ



**వేలేరు ప్రభాతవార్త ఫిబ్రవరి 05:** గోవులను రక్షించుకుంటేనే వ్యవసాయ ప్రగతి సాధ్యం అవుతుందని తెలంగాణ రాష్ట్ర గోషాల ఫెడరేషన్ అధ్యక్షుడు మహేశ్ అగర్వాల్ అభిప్రాయ పడ్డారు. మండలంలోని కమ్మరిపేట శ్రీ పోతన ఫెడరేషన్ ద్వారా పది మంది రైతులకు ఇరువై లేగ దూడలను ఆదివారం ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో యాంత్రీకరన పెరగడంతో పాడి పశువుల పెంపకం తగ్గిపోయిందని యంత్రాలతో సాగుచేయడం వలన పంట పొలాల్లో భూసారం తగ్గి నాణ్యమైన దిగుబడి రావడం తేదని అన్నారు. రసాయన ఎరువులతో పండించిన ఆహార పధార్ధాలు తినడం వలన ప్రజలు అనారోగ్యం పాలు అవుతున్నారని అంధోళన వ్యక్తం చేశారు. రైతులు విధిగా పాడి పశువులను గేదెలను పెంచుకోవాలని లంపి వైరస్ సోకిన పశువులకు షెడరేషన్ ద్వారా ఉచితంగా హోమియోపతి మందులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పాడి రైతులు 1962 అంబులెన్స్ సేవలు వినియోగించు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొమరం భీం జిల్లా గోరక్ష సమితి అధ్యక్షురాలు ధుర్గం రోజా, గోశాల అధ్యక్షులు దేవేందర్ నాయక్, వైస్ ఎంపిపి అంగోతు సంపత్, వార్డు సభ్యులు సంపత్, రవి, రమేశ్, సామల గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### రోడ్డు ధ్వంసం చేసిన వ్యక్తిపై కేసు నమోదు



**వేలేరు ప్రభాతవార్త ఫిబ్రవరి 05:** మండలంలోని గుండ్ల సాగరం గ్రామంలో ఉఫాధి హామీ పథకంలో బాగంగా నిర్మించిన మట్టి రోడ్డును తవ్వి అక్రమంగా తరలించిన వ్యక్తిపై స్తానిక పర్పంచ్ గాదె ధర్మారెడ్డి ఉనతాధికారులకు పిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని మనుమాన్ ఆలయం నుండి ఉఫాధి జిపి నర్సరీ వరకు హామీ పథకం కింద మట్టి రోడ్డును నిర్మించినట్లు తెలిపారు. ఇదే గ్రామానికి చెందిన గాదె వాసుదేవరెడ్డి అనే వ్యక్తి కోడ్డు మట్టిని అక్రమంగా తవ్వి తన ఇంటి నిక్మానానికి ఆడుకున్నట్లు తెలిపారు. దీనితో రోడ్డు గుంతల మయం అయిందని గ్రామ ప్రజలు భావుల కాడికి రాత్రులు పగు రాకపోకల్లో ప్రమదంగా మారిందని అక్రమంగా రోడ్డును ద్వంశం చేసిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీపుకోవాలని స్థానిక పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేసినట్లు తెలిపారు.

జనగామ వార్త

# జిల్లాలో పారామిలటరీకాలనీ ఏర్పాటుకు కలెక్టర్‌కు సైనికుల వినతి

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

జనగామ జిల్లా పారామిలటరీ ఎంప్లాయిస్ సొసైటీ ఆధ్వర్యంలో జనగామ జిల్లాలో పారామిలటరీ కాలనీ ఏర్పాటు చేయాలని, ప్రతీ సైనికుడికి గృహవసతి లేక ఇంటిస్థలం కల్పించాలని ఆదివారం జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్యను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో పారామిలటరీ సైనికుల జిల్లా సలహాదారులు సిహెచ్. మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లా అధ్యక్షుడు దేగల సంపత్ ఆధ్వర్యంలో జిల్లా కమిటీ ఆలోచన మేరకు ఈరోజు కలెక్టర్‌ను కలిసి సైనికుల తల్లి, తండ్రి, భార్యపిల్లలను వదిలి దేశం నలుమూలల్లో విధులు నిర్వహిసునతన్న సైనికులు వారి కుటుంబాలు ఎక్కడో మారుమూల గ్రామంలో నివసిస్తున్నారని, వారికి ఏమైనా అత్యవసరం వైద్యసమస్యలు వచ్చినప్పుడు వారికి సమయానికి సహాయం అందించేవారు లేక కుటుంబాలు



ఇబ్బందులకు గురవుతున్నారని, ఈవిషయమై ఎక్కడో బార్డర్‌లో ఉండే సైనికులు వారి కుటుంబాలకోసం బాధపడుతున్నారని, తమ సమస్యల గురించి సైనికులకంటు ఒక కాలనీని జిల్లాలో ఏర్పాటు చేస్తే మేము లేకున్నా తోటి సైనికుల కుటుంబాలైనా తోడు ఉంటారని, సైనికుల తరుపున కలెక్టర్‌కు వారి సమస్యలపై తెలియచేస్తూ వినతిపత్రం అందచేసినట్లు తెలిపారు. ఈసందర్భంగా కలెక్టర్‌ను సన్మానించి సొసైటీ షీల్డ్ అందచేసినట్లు తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ సైనికులను మేము సన్మానించాలని అని అన్నారు. సొసైటీ వారు ఇచ్చిన వినతిపత్రం పై వారికి అందచేస్తామని, తప్పకుండా జిల్లాలో కాలనీ ఏర్పాటుకు తనవంతుగా వీలైనంత వరకు సహకరిస్తానని వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సైనికులు వి. కిరణ్, ఎన్. యెల్లప్ప, కల్వకుంట్ల సంతోష్, ఎల్. శ్రీకాంత్, బి. శివకుమార్, జె. సాయికుమార్ పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాల ప్రచార రథాలను ప్రారంభించిన ఆలయచైర్మన్

*పాలకుర్తి, ఫిబ్రవరి5 ప్రభాతవార్త :*



పాలకుర్తిలోని శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఈనెల 12నుంచి 21వరకు నిర్వహించనున్న చండికా అమ్మవారి ప్రతిష్ఠ, మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ప్రచార రథాలను ఆలయచైర్మన్ రామచంద్రయ్యశర్మ ఆదివారం ఆలయ ఆవరణలో ప్రచార రథాల పూజనిర్వహించిన అనంతరం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చండికా అమ్మవారి ప్రతిష్ఠ మహాశివరాత్రి బ్రహ్మోత్స వాలకు భక్తులు అధికసంఖ్యలో తరలిరావాలని ఆయన అన్నారు. ప్రచార రథం జిల్లాలోనే కాకుండా ఇతర జిల్లాల్లో కూడా ప్రచారం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ఈవో నందూరి రజనీకుమారి, ఆలయ ధర్మకర్తలు, ఆలయ అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.

## మొక్కులు తీర్చుకున్న మాజీ చైర్మన్ ఎల్లగౌడ్ దంపతులు

*స్టేషన్‌ఘన్‌పూర్, ఫిబ్రవరి5 ప్రభాతవార్త :*



మండలంలోని ఇప్పగూడెం గ్రామ చింతగట్టు సమ్మక్క సారలమ్మ జాతరలో ఎదురుపిండుగ సందర్భంగా ఆదివారం జాతర మాజీ చైర్మన్ మందపురం ఎల్లగౌడ్-కవిత దంపతులు ప్రత్యేకపూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. పూజారులు కుంటమల్లేశం, మందపురం భాషా, పిట్టల మొగిలి గిరిజన సాంప్రదాయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఎల్లగౌడ్ మాట్లాడుతూ దేవతామూర్తులైన తల్లులను నమ్మినవారికి ఎటువంటి కష్టాలు కలుగకుండా అమ్మవారి దీవెనలు ఎల్లప్పుడు ఉంటాయన్నారు. కార్యక్రమంలో జాతర గౌరవ అధ్యక్షులు కత్తుల కట్టయ్య, మందపురం శివాజీ, పిట్టల పెద్దాపురం, రవి భక్తులు పాల్గొన్నారు.

## హైమాక్స్ లైట్స్ ప్రారంభించిన జడ్పీచైర్మన్

*చిల్పూర్, ఫిబ్రవరి5 ప్రభాతవార్త :*



చిన్నపెండ్యాల గ్రామంలో గౌడసంఘం కులదైవం ఎల్లమ్మ దేవాలయం వద్ద జడ్పీ నిధులతో మంజూరైన హైమాక్స్ లైట్లను స్థానిక ప్రజాప్రతినిధులు, గౌడకులస్తులు, పార్టీ శ్రేణులతో కలిసి జనగామ జిల్లా జడ్పీచైర్మన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు పాగాల సంపత్‌రెడ్డి ప్రారంభించారు. గౌడసంఘం అధ్యక్షులు తాళ్లపల్లి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు పూజారి రామ్మోహన్, గౌడసభ్యులు రామ్‌నారాయణ, మొగిలి, క్రాంతికుమార్, రాజు, గట్టురవి, రామ్‌చరణ్, లక్ష్మణ్, ఎంపీటీసీ ఉమా సమ్మయ్య, లింగారెడినడ, జంగం యాదగిరి, గౌడసంఘం సభ్యులు పాల్గొన్నారు.

## నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన కడియం యువసేన

*స్టేషన్‌ఘన్‌పూర్, ఫిబ్రవరి5 ప్రభాతవార్త :*



మండలంలోని చాగల్లు గ్రామంలో మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు పోగుల సారంగపాణి, కడియం యువసేన మండల అధ్యక్షులు జీడి ప్రసాద్, యువసేన చాగల్లు గ్రామ అధ్యక్షులు, కడియం సోషల్ మీడియా ఇన్‌చార్జి అన్నెపు కుమార్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అభివృద్ధి పనుల క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలోవారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. అలాగే ఎమ్మెల్సీ కడియం శ్రీహరి నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిషలు కృషిచేస్తున్నారని అన్నారు. సీఎం ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలను ఎమ్మెల్సీ కడియం శ్రీహరి నాయకత్వంలో ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి ప్రతీ కార్యకర్త కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో కడియం యువసేన సభ్యులు జాబుఅనిల్, బూర్ల యాకయ్య, కూనరాజు, భాస్కర సమ్మయ్య, శగనరేష్, రంజిత్, అన్నెపు రాజు, లొంక విజేందర్, వైట్ల యాకయ్య, సంపత్, సతీష్, సురేష్ పాల్గొన్నారు.

## ఉద్యమ ఉత్తమనంది అవార్డు అందుకున్న డాక్టర్ గుగ్గిళ్లనర్సయ్య

*లింగాలఘణపురం, ఫిబ్రవరి5 ప్రభాతవార్త :*

తెలంగాణ ఉద్యమ కళాకారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో జరుగుతున్న ఉద్యమ గళానికి ఉత్తమ నంది అవార్డు-2023ను లింగాలఘణపురం మండలం నేలపోగుల ఎంపీటీసీ డాక్టర్ గుగ్గిళ్ల నర్సయ్య అందుకున్నారు. ఆదివారం ఆర్ట్స్ అండ్ సైన్స్ ఆడిటోరియంలోజరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ప్రజాయుద్ధనౌక గద్దర్, ప్రజాకవి



గాయకురాలు విమలక్క, ఉద్యమ మరో యుద్ధనౌక కవి గాయకులు ఏపూరి సోమన్న, గిద్దె రాంనర్సయ్య, ఉద్యమకారులు పృథ్వీరాజ్, బుల్లెట్ వెంకన్న, రాజు, తెలంగాణలోని 33జిల్లాల్లో ఉన్న ఉద్యమ కళాకారుల సమక్షంలో గుగ్గిళ్లనర్సయ్య ఉద్యమ ఉత్తమ నంది అవార్డును అందుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను ఈ అవార్డుకు ఎంపికచేసిన నిర్వాహకులకు, ఎంతగానో ఆదరిస్తున్న మీడియా మిత్రులను, తోటి కళాకారులకు కృతజ్ఞతలు తెలియచేశారు.

## వేలంపాటను విజయవంతం చేయాలి

*చిల్పూర్, ఫిబ్రవరి5 ప్రభాతవార్త :*

చిల్పూర్ మండలంలోని శ్రీ బుగులు వెంకటేశ్వరస్వామి ఆధ్వర్యంలో ఈనెల 6న వేలంపాట కార్యక్రమం నిర్వహించనున్నట్లు గుట్ట చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు తెలిపారు. వేలంపాటలో కొబ్బరికాయలు, పూజాసామాగ్రి, గండదీపం, ఆదివారం జరిగే పశుసంత, రాజారి చిట్టీలకు 10గంటల నుంచి వేలం వేయడం జరుగుతుందని, వేలంలో పాల్గొనే వారు నగదు డిపాజిట్ చేయాల్సి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో పూజారిలు బ్రాహ్మణపల్లి రవీందర్‌శర్మ, సౌమిత్రి రంగాచార్యులు, ఆడెపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కమిటీహాళ్ల నిర్మాణానికి నిధులు మంజూరుచేసిన ఎమ్మెల్యే

*స్టేషన్‌ఘన్‌పూర్, ఫిబ్రవరి5 ప్రభాతవార్త :*



స్టేషన్‌ఘన్‌పూర్ మండలం ఇప్పగూడెం గ్రామ యాదవసంఘానికి రెండు కమిటీ హాళ్ల నిర్మాణానికి గాను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి. రాజయ్య నిధులు మంజూరు చేశారు. ఒక్కో కమిటీ హాల్‌కు రూ. 5లక్షల చొప్పున ప్రొసెసింగ్‌ను ఎమ్మెల్యే రాజయ్య ఆదివారం సర్పంచ్ జక్కుల పరుశరాములుకు అందచేయగా వాటిని ఇప్పగూడెం యాదవసంఘం సభ్యులకు అందచేసినట్లు సర్పంచ్ తెలిపారు. ఈసందర్భంగా సర్పంచ్ పరుశరాములు మాట్లాడుతూ కమిటీ హాళ్లు లేక యాదవసంఘం సభ్యులు ఇబ్బందులు చూడలేక రెండుకమిటీ హాళ్లను మంజూరు చేసిన ఎమ్మెల్యే రాజయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల బీసీసెల్ అధ్యక్షుడు వెనగనకూర రాంనర్సయ్య, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు జూలుకుంట్ల రాజశేఖర్‌రెడ్డి, కత్తుల డ్రైవర్ మల్లయ్య, కత్తుల గట్టు మల్లయ్య, జక్కుల రాజ్‌కుమార్, బొట్ల పెద్దాపురం, కత్తులరాజు, కుంటరాంబాబు, నల్లబోయిన సాయిలు, కత్తుల రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుని కుటుంబాన్ని ఆదుకున్న తోటి స్నేహితులు

*రఘునాథపల్లి, ఫిబ్రవరి5 ప్రభాతవార్త :*

మండలంలోని యాపలగడ్డ తండాగ్రామానికి చెందిన వాంకుడోతు శ్రీనివాస్ గత బుధవారం ప్రమాదంలో మృతిచెందగా 2001-02 ఎస్ఎస్‌సి బ్యాచ్‌కు చెందిన మిత్రులు శ్రీనివాస్ కుటుంబానికి రూ. 25వేలు అందచేశారు. మృతుడు శ్రీనివాస్‌కు భార్య అనిత, కుమారుడు, కుమార్తె ఉన్నారు. వారి కుటుంబాన్ని అన్నివిధాలుగా సహాయసహకారాలు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో పాగాల మరసాయి శివప్రసాద్, సట్ల తిరుపతి, ముప్పిడి రాజు, రంజిత్, రాజు, ధనుంజయ, నర్సింహ, నరేందర్‌రెడ్డి, రంజిత్‌రెడ్డి, గణేష్, రాజు, కుమార్ పాల్గొన్నారు.

# కాటారం వార్త

## కుటుంబ సమేతంగా అమ్మవార్లను దర్శించుకున్న జెడ్పీ చైర్‌ఫర్సన్

కాటారం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా జెడ్పీ చైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్ కుటుంబ సమేతంగా మేడారం సమ్మక్క-సారలమ్మ అమ్మవార్లను ఆదివారం దర్శించుకున్నారు. ఈసందర్భంగా ఆలయ అర్చకులు సన్నాయి వాయిద్యాలతో వారికి స్వాగతం పలికారు. అనంతరం అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ అర్చకులు ఆశీర్వచనం చేశారు. ఈసందర్భంగా జెడ్పీ చైర్‌ఫర్సన్ శ్రీహర్షిణీ-రాకేష్ మాట్లాడుతూ..రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, రానున్న రోజుల్లో రాష్ట్రాన్ని అభివృద్ధి దిశలో తీసుకెళ్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

## మార్కెట్ కమిటీ చైర్‌ఫర్సన్‌గా నియమితులైన మమతకు ఘన సన్మానం

కాటారం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త



కాటారం మార్కెట్ కమిటీ చైర్‌ఫర్సన్‌గా నియమితులైన పెండ్యాల మమత-మనోహర్‌ను ఆదివారం బిఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇంచార్జ్, పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ కాటారం మండల అధ్యక్షుడు, కాటారం ఎంపిటీసీ తోట జనార్ధన్ వాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసినట్లు ప్రకటనలో వెల్లడించారు. ఈకార్యక్రమంలో తోట జనార్ధన్‌తో పాటు, రైతు బంధు అధ్యక్షుడు కదుదుల రాజబాపు, బిఆర్ఎస్ పార్టీ సబ్ డివిజన్ యూత్ అధ్యక్షుడు, కాటారం ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్, నరివెద్ది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ

కాటారం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

కాటారం మండలంలోని దామెరకుంట గ్రామానికి చెందిన గోనె రుక్మమ్మ మరణించగా సంవత్సరీక కార్యక్రమానికి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, పిఏసిఎస్ చైర్మన్ చల్ల నారాయణ రెడ్డి ఆదివారం హాజరయ్యారు. ఈసందర్భంగా మృతురాలి ఆత్మశాంతి చేకూరేలా వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. వారివెంట దామెరకుంట సర్పంచ్ బాసాని రఘువీర్, పిఏసిఎస్ డైరెక్టర్ బాసాని హిమాకర్, రాంశెట్టి రాజు, కాయిత తిరుపతి, అయిత వీరన్న, కాటారం గ్రామ కమిటీ అధ్యక్షులు కొండ రాము, గోగు రాజేష్ తదితరులు ఉన్నారు.



## కానిస్టేబుల్ లాల్‌సింగ్ ఔదార్యం...!

### -సహచరుడికి ఆర్థిక సహాయం

చిట్యాల, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

ఆపదలో ఉన్నవారిని ఆదుకునే వాడే నిజమైన స్నేహితుడు అనే నినాదాన్ని అందుకున్న చిట్యాల పోలీస్‌స్టేషన్‌లో పని చేస్తున్న కానిస్టేబుల్ లాల్‌సింగ్ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ తన సహచరుడికి ఉపక్రమించాడు. శాయంపేట మండలం వసంతపూర్ గ్రామానికి చెందిన తన బాల్య మిత్రుడు మంద రాములు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. కదు



పేదరికంలో ఉన్న రాములకు ఆర్థిక సహాయం

చేసి ఆదుకోవాలని భావించాడు. తన చరవాణీలోని వాట్సప్, స్టేటస్‌లో రాములు పరిస్థితిని పోస్ట్ చేశారు. స్పందించిన తన బాల్య మిత్రులు, పోలీస్ సిబ్బంది, చిట్యాల మండలం ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు స్పందించి రాములుకు ఆర్థిక సహాయం అందించేందుకు ముందుకు వచ్చారు. కానిస్టేబుల్ లాల్‌సింగ్ చేసిన ప్రయత్నానికి రూ.50వేల నగదును రాములుకు అందించినట్లు చెప్పారు. తన సహచరుడి వైద్య ఖర్చుల కోసం సహకరించిన ప్రతి ఒక్కరికి కానిస్టేబుల్ లాల్‌సింగ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. లాల్‌సింగ్ ప్రయత్నానికి స్థానిక ప్రజాప్రతినిధులు, పోలీసు అధికారులు, సిబ్బంది కానిస్టేబుల్ లాల్‌సింగ్‌ను అభినందించారు.

## రేవంతుడి యాత్రకు మద్దతుగా మండల కాంగ్రెస్

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ చీఫ్ రేవంత్ రెడ్డి తలపెట్టబోయే హాత్ సే హాత్ జోడో అభియాన్ యాత్ర రాష్ట్రవ్యాప్తంగా ఎటువంటి ఆటంకం జరగకుండా నిర్విరామంగా, ప్రజాక్షేత్రంలో, ప్రజానీరాజనాలతో ముందుకు సాగాలని కోరుతున్నట్లు పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యువనేత బట్టా విజయ్‌గాంధీ అన్నారు. ఆటు దేశంలో, ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలనే ఆకాంక్షతో బూర్గంపహాడ్ సాయిబాబా మందిరం నుండి ఆశీస్సులు తీసుకుని, భద్రాచలం శ్రీ సీతారాములవారి పాదాలచెంతకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు బట్టా విజయ్ గాంధీ నేతృత్వంలో నియోజకవర్గ, మండల కాంగ్రెస్ యంత్రాంగం సమన్వయంతో అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ ప్రతినిధులు, మండల కాంగ్రెస్ కమిటీ సభ్యులు, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు, పలువురు కాంగ్రెస్ సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ అనుబంధసంఘాలు ప్రతినిధులు, పార్టీ సోషల్ మీడియా సభ్యులు, విజయ్ గాంధీ యువసైన్యం తదితరులు పాల్గొన్నారు.





## నేటి నుండి శ్రీముత్యాలమ్మ వారి జాతర ప్రారంభం


### -9 రోజుల పాటు నిర్వహించనున్న అమ్మవారి 22వ జాతర

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం గ్రామంలో తరతరాలుగా వెలసి ఉన్న గ్రామదేవత శ్రీముత్యాలమ్మ అమ్మవారి 22వ జాతర సోమవారం నుండి ప్రారంభం కానుంది. ఈ నెల 6వ తేదీ నుండి 14వ తేదీ వరకు 9 రోజుల పాటు జాతర నిర్వహించేందుకు ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసింది. మొదటి రోజు అమ్మవారిని ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం నూతన పట్టు వస్త్రాలతో పూలమాలలతో అలంకరించి ప్రత్యేక పూజలను నిర్వహించనున్నారు. 9 రోజుల పాటు



దేవాలయానికి వచ్చే భక్తులకు ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. సాయంత్రం 9 రోజుల పాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నారు. అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ కమిటీ, గ్రామపంచాయతీ అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. భక్తులు తమ మొక్కుబడులను, ధనరూపేణ, ధాన్యరూపేణ కానీ, వస్తు రూపేణ కానీ దేవాలయ కమిటీకి అందజేయాల్సిందిగా ఆలయ కమిటీ చైర్మన్ చుక్కా గణేష్‌రెడ్డి భక్తులకు విజ్ఞప్తి చేశారు. జాతర మొదటిరోజు సోమవారం రాత్రి 8.30 గంటలకు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా తాడేపల్లిగూడెం వారిచే గుడ్‌విల్ ఆర్కెస్ట్రా అనే సినీ మ్యూజికల్ నైట్ కార్యక్రమం జరగనుంది.



## నిర్వాసిత రైతులను అయోమయంలో పడేసిన ప్రభుత్వం

### -కొమరం దామోదర్‌రావు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం గోదావరి వద్ద రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తున్న సీతమ్మ ప్రాజెక్టు నిర్వాసిత రైతాంగానికి ప్రభుత్వం ఎకరానికి రూ.8లక్షలు నష్టపరిహారం చెల్లించిందని, గోదావరి ఒడ్డు నుండి 200ల అడుగుల దూరం వరకు భూ సేకరణ చేస్తామని చెప్పి రైతులను మభ్యపెట్టిందని, పనులను ప్రారంభించిన తరువాత మరో 50 అడుగుల మేర విస్తీర్ణం కావాలంటూ మరలా సర్వే నిర్వహించడం వల్ల రైతులు అయోమయంలో పడ్డారని దుమ్ముగూడెం, చర్ల మండలాల సీతమ్మసాగర్ ప్రాజెక్టు భూ నిర్వాసితుల సంఘం అధ్యక్షుడు కొమరం దామోదర్‌రావు విమర్శించారు. అత్యంత విలువైన భూములను పోగొట్టుకున్న రైతాంగంపై గోరుచుట్టుపై రోకలి పోటు అన్నట్లుగా భూ సేకరణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం బ్రిటిష్ అధికారులనే తలదన్నే విధంగా ప్రవర్తిస్తుందని ఆయన దుయ్యబట్టారు. ఎటూ చాలని నష్టపరిహారాన్ని చెల్లించిన రాష్ట్ర ప్రభుత్వం రైతులను మోసం చేసే విధంగా ప్రవర్తిస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు తగిన న్యాయం చేయాలని రైతుల్లో ఉన్న భయాందోళనను తొలగించాలని, ప్రాజెక్టు డిజైన్‌ను ప్రజల ముందు ఉంచాలని ఆయన డిమాండ్ చేశారు.

# కలం కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలి

**జర్నలిస్టుల దీక్షలకు బీఎంఎస్ మద్దతు**

**నాల్గవ రోజుకు చేరిన జర్నలిస్టుల దీక్షలు**

**అసెంబ్లీలో లేవనెత్తుటకు ఎంఎల్ఎల అంగీకారం**



**భూపాలపల్లి, ఫిబ్రవరి 05, ప్రభాతవార్త**

మాకు ఇచ్చిన ఇళ్ల స్థలాలు మాకే కావాలని కోరుతూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జర్నలిస్టులు చేపట్టిన నిరాహార దీక్షలు ఆదివారంకు నాల్గవ రోజుకు చేరాయి. 4వ రోజు చేపట్టిన దీక్షలకు బిఎంఎస్, తీన్మార్ మల్లన్న టీం మద్దతు తెలిపి సంఘీభావం ప్రకటించారు. జర్నలిస్టులు చేపట్టిన నిరాహారదీక్షల సందర్భంగా హాజరైన బీఎంఎస్ భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ అప్పాని శ్రీనివాస్ బీజేపీ ఎంఎల్ఎ ఈటెల రాజేందర్ దృష్టికి తీసుకుపోగా దీక్షలు చేపట్టిన జర్నలిస్టులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎంఎల్ఎ దుద్దిళ్ల శ్రీధర్‌బాబు జర్నలిస్టులు చేపట్టిన నిరాహారదీక్షల విషయంలో మాట్లాడారు. ఈసందర్బంగా బీజేపీ ఎంఎల్ఎ ఈటెల రాజేందర్, కాంగ్రెస్ ఎంఎల్ఎ దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో భూపాలపల్లి మండల విలేకరులకు ఇండ్ల స్థలాలను కేటాయించగా స్వరాష్ట్రంలో అధికారంలో కొనసాగుతున్న టిఆర్ఎస్ ప్రభుత్వం అట్టి స్థలాలను లాక్కోవాలని చూడటం పట్ల తీవ్రంగా ఖండించారు. భూపాలపల్లి మండలంగా కొనసాగిన సమయంలో 2013లో ప్రభుత్వం జర్నలిస్టులకు ఇంటి స్థలాలను అప్పటి తహసీల్దార్ కేటాయించటం జరిగిందని వెల్లడించారు. ఇందుకు భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి జర్నలిస్టుల స్థలాల కోసం అనుమతి ఇవ్వటం జరిగిందని అన్నారు. కాగా జిల్లా ఏర్పాటు అనంతరం కలెక్టర్ కార్యాలయం నిర్మాణం చేపట్టగా ఇతర నిర్మాణాల కోసం జర్నలిస్టుల పట్టాలను కలెక్టర్ రద్దు చేయటం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఎటువంటి వేతనాలు లేకుండా ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తున్న కలం కార్మికులకు సంబందించిన పట్టాలను రద్దు చేయటం సరికాదని, ఈ విషయంలో అసెంబ్లీలో ప్రస్తావించటం జరుగుతుందని వారు హామీ ఇచ్చారు. బిఎంఎస్ భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ అప్పాని శ్రీనివాస్ మాట్లాడుతూ నిబంధనల ప్రకారం జర్నలిస్టులకు పట్టాలు ఇవ్వగా, కొంత మంది నిర్మాణాలు చేపట్టిన క్రమంలో తిరిగి స్వాధీనం చేసుకోవాలని అధికారులు, టిఆర్ఎస్ ప్రతినిధులు కుమ్మక్కు అయి ప్రయత్నాలు చేయటం సరికాదని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంకు చిత్తశుద్ది ఉంటే నిరంతరం ప్రజల సమస్యల కోసం శ్రమిస్తున్న కలం కార్మికులకు ప్లాట్లు ఇవ్వటంతో పాటు ఇండ్లు నిర్మించుకోవటం కోసం నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల పట్టాలను తిరిగి కొనసాగించాలని లేని పక్షంలో జర్నలిస్టులు చేపట్టే నిరసన ఆందోళన కార్యక్రమాలకు మద్దతుగా ఉంటామని వారు ప్రకటించారు. కలం వృత్తిని నమ్ముకొని బతుకుతున్న జర్నలిస్టులకు సంస్థలు ఎటువంటి వేతనాలు ఇవ్వనప్పటికి సమాజ సేవ కోసం పనిచేస్తున్న క్రమంలో ప్రభుత్వం నివేశన స్థలాలు ఇవ్వగా, జిల్లా కేంద్రం మూలంగా అట్టి స్థలాల రేట్లు పెరగటంతో కొంత మంది కన్నుపడి రద్దు చేయించటం కోసం ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఆర్థికంగా వెనకబడిన జర్నలిస్టులకు ప్రభుత్వం తరపున చేయూత అందించాల్సి ఉండగా అందుకు విరుద్ధంగా ఇచ్చిన ప్లాట్లను వెనక్కుతీసుకోవాలని కలెక్టర్ నిర్ణయం తీసుకోవటం సరికాదని, అట్టి నిర్ణయంను పరిశీలన చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఎంఎస్ నాయకులు సుజేందర్, పాండాల మల్లేష్, రంగనాయకులు జనార్దన్, కొత్తూరి మల్లేష్, భాస్కర్, శ్రీనివాస్, పాత రమేష్, ఒడెలు, బిక్షపతి, తీన్మార్ మల్లన్న టీం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కన్వీనర్ రవి పటేల్, పోనగంటి రాజు, చంద్రశేఖర్, కర్ణాకర్, జీవన్, రాజు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు



## పట్టాలు సాధించే వరకు పోరాటం ఆగదు


**భూపాలపల్లి, ఫిబ్రవరి 05, ప్రభాతవార్త**

భూపాలపల్లి పట్టణంలో గుడిసెలు వేసుకున్న వారందరికి పట్టాలు ఇచ్చే వరకు పోరాటం కొనసాగిస్తామని సీపీఎం జాతీయ నాయకులు జి నాగయ్య వెల్లడించారు. సీపీఎం జిల్లా కమిటీ ఆద్వర్యంలో ఆదివారం పట్టణంలోని బాంబులగడ్డ నుండి ఇండ్ల స్థలాల వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంకు సీపీఎం జిల్లా కార్యదర్శి బందు సాయిలు అధ్యక్షత వహించగా జాతీయ నాయకులు నాగయ్య గుడిసె వాసులను ఉద్దేశించి మాట్లాడారు. సీఎం కేసిఆర్ నిండు అసెంబ్లీ సాక్షిగా జీవో నెంబర్ 58 ప్రకారం పేదలకు భూములను పంచి ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షలను అందజేస్తామని హామీ ఇవ్వటం జరిగిందని అన్నారు. అసెంబ్లీలో చేసిన ప్రకటన మేరకు గుడిసెలు వేసుకున్న ప్రతి ఒక్కరికి పట్టాలు ఇచ్చి ఇంటి నిర్మాణంకు నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇంత వరకు డబుల్ బెడ్ రూంలు నిర్మించి పేదలకు అందజేయకపోవటం వలన జిల్లా వ్యాప్తంగా భూపోరాటాలు చేయటం జరుగుతుందని అన్నారు. గుడిసె వాసులు భూపోరాటం చేస్తున్నారని, అధికార యంత్రాంగం స్పందించి పట్టాలు ఇవ్వాలని లేని పక్షంలో ఆందోళన, పోరాట కార్యక్రమంను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాంబశివ, దామెర కిరణ్, వెలిశెట్టి రాజయ్య, కంపేటి రాజయ్య, వంగాల రామస్వామి, గుర్రం దేవేందర్, అత్కూరి శ్రీకాంత్, ప్రీతి గుడిసెవాసుల కమిటి నాయకులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి కేసిఆర్ ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నియోజకవర్గం భద్రాచలం స్థానిక అంబేద్కర్ సెంటర్ నందు బహుజన సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో ఒక్కరోజు నిరాహార దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బహుజన సంక్షేమ పరిషత్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఏవి.రావు మాట్లాడుతూ.. వరదల సమయంలో భద్రాచలం వచ్చిన కేసీఆర్ రూ.100కోట్లు భద్రాచలానికి అభివృద్ధికి ప్రకటించి ఆరు నెలలు అవుతున్న ఇంతవరకు రూ.1 కూడా ఇవ్వలేదు అని ఇకనైనా ఈ యొక్క అసెంబ్లీ సమావేశాల్లో రూ.1000 కోట్లు భద్రాచలానికి అభివృద్ధికి కేటాయించాలని, ఈయొక్క అసెంబ్లీ సమావేశాల్లో బడ్జెట్ ప్రవేశపెట్టాలని, ఈ యొక్క దీక్ష ద్వారా ప్రభుత్వానికి తెలియజేయాలని, ఉద్దేశంతో ఒక్కరోజు దీక్ష చేపట్టడం జరిగిందని ఆయన అన్నారు. డాక్టర్ భానుప్రసాద్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సరేళ్ల నరేష్, ఎమ్మార్పీఎస్ నాయకులు దుర్గాప్రసాద్, జనతా పవర్ యూత్ అధ్యక్షులు ప్రకాష్, గురజాల వెంకటేశ్వర్లు, దాసరి శేఖర్ యొక్క దీక్షకు సంఘీభావం తెలిపారు.




## అన్ని పోలింగ్ బూతులలో బీజేపీ భరోసా కార్యక్రమం నిర్వహించాలి

**అశ్వాపురం,ఫిబ్రవరి05,ప్రభాతవార్త.**

భారతీయ జనతా పార్టీని బలోపేతం చేసేందుకు మండలంలోని అన్ని పోలింగ్ బూత్‌లలో బీజేపీ భరోసా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని పార్టీ నియోజకవర్గ విస్తారక్‌గా నియమించిన కొండి ప్రభాకర్‌రావు,పార్టీ రాష్ట్ర నాయకులు, అగ్రికల్చర్ రైస్ రీసెర్చ్ మేనేజ్‌మెంట్ కమిటీ మెంబర్ ముస్కు శ్రీనివాసరెడ్డి,కన్వీనర్ పున్నం బిక్షపతి, పిలుపునిచ్చారు.ఆదివారం పార్టీ మండల అధ్యక్షుడు తాటిపాముల ఐలయ్య అధ్యక్షతన మొండి కుంటలో జరిగిన మండలకమిటి సమావేశంలో దారు మాట్లాడుతూ పార్టీ ఆదేశాలమేరకు ప్రజాసమస్యలను తెలుసుకుంటూ ప్రజాగోస-బీజేపీ భరోసా కార్యక్రమాన్ని నిర్వహించాలని,రాష్ట్రప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ కేంద్రప్రభుత్వ సంక్షేమపథకాలను విస్తృ తంగా ప్రచారం చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదరి ్శ బత్తుల రామకృష్ణ, జిల్లా కార్యవర్గసభ్యులు సురకంటి లింగారెడ్డి,మండల ప్రధాన కార్యదర్శులు సున్నం సారయ్య,కల్లూరి రామారావు,కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు కొల్లు లింగారెడ్డి,మహిళా మోర్చా మండల అధ్యక్షు రాలు సోమ కృష్ణకుమారి,మండల కార్యదర్శి కోలా భాస్కర్, ఉపాధ్య క్షులు పాటి వెంకటరెడ్డి,బండ్ల నాగేశ్వరరావు,మండల నాయకులు జాలె రవీందర్‌రెడ్డి, మాదిరెడ్డి వెంకటరెడ్డి,కోండ్రు జంపన్న,సురకంటి నర్సింహారావు,పోతోజు మురళి తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్‌లో సింగరేణికి 1650 కోట్లు కేటాయింపు

**భూపాలపల్లి, ఫిబ్రవరి 05, ప్రభాతవార్త**

కేంద్రంలోని మోది ప్రభుత్వం బడ్జెట్‌లో తెలంగాణలోని సింగరేణి సంస్థకు 1650 కోట్లు కేటాయించటం జరిగిందని ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తిరెడ్డి, రాష్ట్ర నాయకులు చందుపట్ల సత్యపాల్‌రెడ్డి అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్యం వలన కేసిఆర్ ప్రభుత్వం తీరుతో సింగరేణి మనుగడకు ముప్పు వాటిల్లుతుందని, పరిరక్షణ కోసం కార్మిక లోకం ముందుకు రావాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి సంస్థకు బొగ్గు, విద్యుత్ బకాయిలు సుమారుగా రూ 25వేల కోట్లను చెల్లించాల్సి ఉందని, సింగరేణికి వడ్డీ రూపంలో సంవత్సరానికి 3వేల 500 కోట్ల చెల్లిస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా 45 గనులు తెరచే అవకాశం ఉందని, లేదా బొగ్గు బ్లాకులను వేలంలో ద్వారా పొందవచ్చని అన్నారు. బొగ్గు బ్లాకుల కేటాయింపు వంటి



ముఖ్యమైన అంశాల్లో రాజకీయాలు చేయవద్దని, సింగరేణిలో బిఎంఎస్‌తో పాటు ఇతర సంఘాలు సైతం హెచ్చరిస్తున్నాయని వెల్లడించారు. తెలంగాణ స్వరాష్ట్రం కోసం 35 రోజుల పాటు సకల జనుల సమ్మె చేసి అనేక పోరాట కార్యక్రమాలను చేపట్టిన ఘనత సింగరేణి కార్మికులకు చెందుతుందని అన్నారు. నూతన బొగ్గు గనులు రాకుండా బిఆర్ఎస్ అడ్డుకుంటుందని, తాడిచర్ల ఎవరి బినామి అని ప్రశ్నించారు. కోయగూడెంలో వేసిన టెండర్ బినామి లిక్కర్ స్కామ్ అరవింద చరత్ చంద్ర ఎవరి బినామినో తేల్చాలని డిమాండ్ చేశారు. కోలిండియాలో అలవెన్స్‌లపై ఐటి మాఫీ చేస్తుండగా సింగరేణి కార్మికులకు ఎందుకు చేయటం లేదని, కోలిండియాలో కాంట్రాక్ట్ కార్మికులకు రోజుకు రూ. 935 చెల్లిస్తుండగా సింగరేణిలో ఎందుకు చెల్లించటం లేదని అన్నారు. సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికులకు రోజుకు రూ. 435 చెల్లిస్తూ శ్రమదోపిడికి పాల్పడుతున్నారని ఆరోపించారు. కేంద్రంలోని మోది ప్రభుత్వం సింగరేణి విస్తరణ, అభివృద్ది కోసం బడ్జెట్‌లో 1650 కోట్లు కేటాయించటం జరిగిందని, ఉద్యోగులకు ఆదాయపు పన్ను నుండి 7 లక్షల వరకు ఊరట కల్పించారని పేర్కొన్నారు. కేంద్రంలోని మోది ప్రభుత్వం ప్రవేశపెట్టిన అన్ని వర్గాలకు ఆమోదం లభించినప్పటికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం విమర్శించటం సరికాదని అన్నారు. పట్టణ ఉపాధ్యక్షుడు కోరే సుధాకర్, నాయకులు సామల మధుసూదన్‌రెడ్డి, తుమ్మేటి రాంరెడ్డి, ఊరటి మునేందర్, కరివేద మనోహర్‌రెడ్డి, కంబాల రాజయ్య, నాంపల్లి కుమార్, కడారు మాలతి, స్వరూప, కనుకుంటన లనరేష్, ఉనుకొండ రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో బొడ్రాయి పునఃప్రతిష్టాపన

## -ముగిసిన ఐదు రోజుల పండుగ వేడుకలు- గ్రామ దేవతలను దర్శించుకున్న పురప్రముఖులు

మహబూబాబాద్, , ప్రభాతవార్త: గత కొన్ని సంవత్సరాల క్రితం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో బొడ్రాయి గ్రామ దేవతను నెలకొల్పారు. అప్పటినుండి మరల వేడుకలను నిర్వహించకపోగా గత కొద్ది



రోజుల క్రితం మహబూబాబాద్ పురప్రముఖులు వేదపండితులతో చర్చించి మరోసారి బొడ్రాయి (నాభిశిల) పునఃప్రతిష్టాపన చేయాలని నిర్ణయించారు. దానిలో భాగంగానే ఈ నెల 1 నుండి బొడ్రాయి పునఃప్రతిష్ట వేడుకలను ఐదు రోజుల పాటు పాత బజార్‌లోని వేణుగోపాల స్వామి దేవాలయం సమీపంలో ఏర్పాటుచేశారు. ఆదివారం ముగింపు సందర్భంగా బొడ్రాయి పునఃప్రతిష్ట ఉత్సవ కమిటీ సభ్యులు



తెల్లవారుజామున గ్రామదేవత వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి పట్టణ శివారు ప్రాంతంలో అన్ని కుల సంఘాల సహకారంతో వివిధ పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో బలి



కార్యక్రమాన్ని నిర్వహించారు. దీంతో జిల్లా కేంద్రానికి వచ్చే వివిధ ప్రాంతాల నుండి వచ్చే వాహనాలతో పాటు ప్రజల రాకపోకలు సుమారు రెండు గంటల పాటు నిలిపివేశారు. అదేవిధంగా బొడ్రాయి పునఃప్రతిష్ట చేసిన ప్రాంతంలో శివసత్తులు పూనకాలు, కళాకారుల విన్యాసాలతో ఆ ప్రాంతమంతా సందడిగా సంతరించుకుంది.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ నాయక్ దంపతులు, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు దంపతులు, ఎంపీ మాలోత్ కవిత దంపతులు, మున్సిపల్ చైర్మన్ రాంమోహన్ రెడ్డి దంపతులు



భక్తి శ్రద్ధలతో నైవేద్యాన్ని సమర్పించారు. అదేవిధంగా మాజీ కేంద్ర మంత్రి పోరిక బలరాం నాయక్, జెన్నారెడ్డి భరత్‌చందర్ రెడ్డి, జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు, వార్డు కౌన్సిలర్లను ఉత్సవ కమిటీ



సభ్యులు బొడ్రాయి పునఃప్రతిష్ట వేడుక సమయంలో ఘనంగా సన్మానించారు.

# అంగరంగ వైభవంగా గోకల్యాణం

దమ్మపేట, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: మండల కేంద్రం దమ్మపేటలో గోకల్యాణ వేడుకను అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్థానిక శిరిడి సాయిబాబ మందిరంలో పసుమర్తి రాఘవులు-నాగమణి దంపతుల ఆధ్వర్యంలో గోకల్యాణ క్రతువును సాంప్రదాయబద్ధంగా





గోకల్యాణ క్రతువును జరిపారు. గోవులకు కల్యాణ తిలకం దిద్ది అలంకరించి వేదమంత్రోక్షారణల మధ్య, భక్తజన సందోహం మధ్య కల్యాణ క్రతువును భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కల్యాణ వేడుకను తిలకించి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.



# ముగిసిన వాయిస్ 4 గర్ల్స్ దిశ ముగింపు సంబరాలు



దమ్మపేట, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: మండల పరిధిలోని అంకంపాలెం గిరిజన గురుకుల ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో వాయిస్ 4 గర్ల్స్ దిశ ముగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గత 10రోజులగా జరుగుతున్న ఈ కార్యక్రమంలో బాలికలకు ఆరోగ్య జాగ్రత్తలు, కెరీర్ గైడెన్స్, సమాజంలోని అసమానతలను ఆడపిల్లలు ఎలా ఎదుర్కోవాలి అనే అంశాలను జాయ్‌ఫుల్ లెర్నింగ్ ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. గత 10రోజులుగా నేర్చుకున్న



అంశాలను ముగింపు రోజైన ఆదివారం నాటక నృత్య ప్రదర్శనలు చేపించారు. ఈ కార్యక్రమానికి హాజరైన డిడి రమాదేవి మాట్లాడుతూ మహిళ సాదికారత సాధించే దిశగా బాలికలు విద్యార్థి దశ నుండే సంసిద్ధులు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు తోలెం వెంకటేశ్వర్లు, వార్డెన్ భవాని, ఉపాధ్యాయులు శ్యామల, నాగేంద్రమ్మ, విద్యార్థినిల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

## హమాలీ వేతన సమగ్ర చట్టం అమలు చేయాలి



మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 05, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం హమాలీ కార్మికులకు వేతన భద్రతతో కూడిన సంక్షేమ బోర్డును ఏర్పాటుచేయాలని తెలంగాణ ప్రగతిశీల హమాలీ మిల్ వర్కర్స్ ఫెడరేషన్ (ఐఎఫ్‌టియు) అనుబంధ రాష్ట్ర ఉపాధ్యక్షులు జక్కుల యాకయ్య అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో ఈ నెల 9న హైద్రాబాద్‌లో జరిగే సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రాలను ఆవిష్కరించారు. అర్జున్ సేన్ నివేదిక ప్రకారం కార్మికుల పరిస్థితులను పరిశీలించి 15 నిబంధలను రూపొందించడం జరిగిందన్నారు. రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత కార్మికుల సమస్యలు పట్టించుకోకుండా బంగారు తెలంగాణకు హమాలీలను, ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో భారత కార్మిక సంఘాల సమైఖ్య జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొత్తపల్లి రవి, బిల్లకంటి సూర్యం, నాయకులు జక్కుల అశోక్, భూక్యా సురేష్, ధర్మా, పాల్గొన్నారు.

## బిసి కార్పోరేషన్ ఏర్పాటుచేయాలి



మహబూబాబాద్ నెహ్రూసెంటర్, ఫిబ్రవరి 05, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో బిసి కార్పోరేషన్ ఏర్పాటుచేయాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిసిలు తమ హక్కుల సాధనకై నడుం బిగించాలని పిలుపునిచ్చారు. గత ఎనిమిదేళ్లుగా బడ్జెట్లో బిసిలకు కేటాయిస్తున్న అరకొర నిధుల ఖర్చు విషయంలో ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. తెలంగాణ సిద్ధాంత కర్త ఆచార్య జయశంకర్ ఆశయాలను తుంగలో తొక్కి బిసి హక్కులను కాలరాస్తుందన్నారు. ఏదేమైనా బిసిల సంక్షేమానికి పెద్ద పీట వేసి అత్యధిక నిధులు కేటాయించాలని లేనిచో ప్రభుత్వానికి సరైన సమయంలో సరైన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సాగర్ రామరాజు, చిట్టిమల్ల శ్రీమన్, అంజయ్య, రాం, సంజీవ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు సుభిక్షంగా ఉండాలి

మరిపెడ, ఫిబ్రవరి 05, ప్రభాతవార్త:



గ్రామ ప్రజలు సుభిక్షంగా ఉండాలని డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని ఉల్లేపల్లి శివారు లునావత్ తండాలో సర్పంచ్ లునావత్ వీరమల్లు ఆధ్వర్యంలో శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక గిరిజన తండాలు గ్రామ పంచాయితీలుగా అభివృద్ధి చెందాయని, నిత్యం పాడిపంటలతో, పశుసంపదలతో వర్ధిల్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్ రావు, బిఆర్ఎస్ డోర్నకల్ యువనేత డిఎస్ రవిచంద్ర, ఎండి అయూబ్ పాషా, మాజీ ఎంపిపి వెంకన్న, ఉపసర్పంచ్ బానోత్ సరోజ, స్థల దాత ఏలేందర్, గ్రామ పార్టీ అధ్యక్షులు బద్రు నాయక్, ఉపాధ్యక్షులు కృష్ణ, భిక్షం, సైదులు, దేవుజా, రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## ఆత్మీయ అనురాగాలు ఎంతో గొప్పవి : ఎంపిపి



నెల్లికుదురు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

స్థానిక ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ సతీమణీ డాక్టర్ సీతామహాలక్ష్మి దంపతుల ఆత్మీయ అనురాగాలు ఎంతో గొప్పవని నెల్లికుదురు ఎంపిపి ఎర్రబెల్లి మాదవినవీన్‌రావు ఆనందాన్ని వ్యక్తం చేశారు.గత కొన్ని రోజులుగా జిల్లా కేంద్రంలో కనివిని ఎరుగనీ రీతిలో బొడ్రాయి పండుగ ఉత్సవాన్ని నిర్వహించుకోగా, ఆదివారం ముగింపు కార్యక్రమంలో నియోజకవర్గ మొదటి పౌరులులైన ఎమ్మెల్యే దంపతులకు ఎమ్మెల్యే క్యాంఫ్ కార్యాలయంలో ఎంపిపి ఎర్రబెల్లి మాదవి నవీన్‌రావు దంపతులు సాంప్రదాయ ప్రకారం నూతన వస్త్రాలను అందచేశామన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులు చూపించిన పలుకరింపులు,ప్రేమానురాగాలు మరువలేనివని, వెలకట్టలేనివని అభివర్ణించారు.

## రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ

వేములవాడ, ప్రభాతవార్త :

వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి ఆలయంలో ఆదివారం భక్తుల రద్దీ నెలకొంది. సెలవు దినం కావడంతో వివిధ ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. భక్తుల రద్దీతో ఆలయ ప్రాంగణంలో సందడి నెలకొంది.

## తనపై ఆరోపణలు చేయడం విడ్డూరం

### ఉపసర్పంచ్ డొనికెని స్వాతి



దంతాలపల్లి, ఫిబ్రవరి 05, ప్రభాతవార్త

గత కొన్ని రోజుల క్రితం మండలంలోని బీరిశెట్టిగూడెం సర్పంచ్ గుగులోతు నెహ్రూనాయక్ కుటుంబ కలహాల కారణంగానే ఆత్మ హత్యాయత్నానికి పాల్పడడం జరిగిందని,ఈ సంఘటనకు కారకులు గ్రామ ఉపసర్పంచ్ డొనికెని స్వాతి, మరి కొంతమందిపై నిందలు మోపడం సరైంది కాదని ఉపసర్పంచ్ డొనికెని స్వాతి వెంకన్నలు తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో ఆమె మాట్లాడుతూ గ్రామాభివృద్ధి విషయంలో బిల్లులు మంజూరు చెక్కులపై ఉపసర్పంచ్ సంతకాలు పెట్టటం లేదని ప్రచారం చేయడం సరైంది కాదని, నేను ఎప్పుడూ అలాంటి ఇబ్బందులకు గురి చేయలేదని గుర్తు చేశారు. ఆత్మహత్యాయత్నానికి కారణం సర్పంచ్ ఇంటి సమస్యలే కారణమైనప్పటికి తప్పుడు ప్రచారం చేస్తూ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం విచారకరమన్నారు. అధికారులు నిజాలు తెలుసుకొని తప్పు ఋజువు అయితే మాపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ పాషా, నరేందర్, తదితరుల పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రేస్ అధ్యక్షున్ని పరామర్శ

నెల్లికుదురు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

మండలంలోని వావాలాల గ్రామానికి చెందిన యూత్ కాంగ్రేస్ మండల అధ్యక్షులు గోగుల అశోక్ ఇటీవల ప్రమాధవశాత్తు వ్యవసాయ బావిలో కాలుజారీ పడటంతో కాళ్ళకు గాయాలైయ్యాయి. ఈ క్రమంలో ఆదివారం బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు సత్యపాల్‌రెడ్డి, జిల్లా కాంగ్రేస్ కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్‌లు రావుల సతీష్, బాలాజీ నాయక్ నాయకులు గంగిడి ఎల్లారెడ్డిలతోపాటు పలువురు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



## దెగావత్ తండా గ్రామ అభివృద్ధి కమిటీ ఎన్నిక

రుద్రంగి, ప్రభాతవార్త :

మండలంలోని దెగావత్ తండా గ్రామంలో గ్రామ అభివృద్ధి కమిటీని సర్పంచ్, పాలకవర్గం, గ్రామస్తుల ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బానోతు ఆనంద్, ఉపాధ్యక్షుడిగా కునుసోత్ తార్య, క్యాషియర్‌గా బోడ గోవర్ధన్లు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమను ఏకగ్రీవంగా ఎన్నుకున్న గ్రామ ప్రజలకు సర్పంచ్, పాలకవర్గం సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలోని సమస్యలను అలాగే సేవాలాల్ మహారాజ దేవస్థానంను పూర్తి చేస్తామన్నారు. తమను ఏకగ్రీవంగా ఎన్నుకున్న గ్రామ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తిరుపతి, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు దేవా, గ్రామస్తులు అబ్బుత్ లాల్, కోబల్, భూమా, మాజీ వీడీసీ చైర్మన్ దేవేందర్, వర్జ్య, పర్షరాం, నర్సింగ్, బద్రూ, భూపతి, నారాయణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# రాజన్న సేవలో పలువురు ప్రముఖులు

వేములవాడ, ప్రభాతవార్త :

వేములవాడ శ్రీరాజ రాజేశ్వరస్వామివారిని ఆదివారం పలువురు ప్రముఖులు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. నిజామాబాద్ జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, కరీంనగర్ పోలీస్ కమిషనర్ ఎల్ సుబ్బారాయుడు రాజన్నను దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. దర్శనానంతరం ఆలయ అద్దాల మండపంలో అర్చకులు వేదోక్త ఆశీర్వచనం గావించగా, ఆలయ అధికారులు స్వామివారి ప్రసాదం చిత్రపంట అందజేశారు.



# వాసుదేవాశ్రమంలో వార్షికోత్సవం

### - రుక్మిణీ వేణుగోపాలస్వామి కళ్యాణోత్సవం

ముస్తాబాద్, ప్రభాతవార్త :

మండలంలోని బందనకల్ గ్రామంలో గల శృంగేరీ శంఖర మఠము శాఖ(వాసుదే వాశ్రమం) వార్షిక మహోత్సవం మూడు రోజుల వేడుకల్లో భాగంగా మూడవ రోజు స్వామివారి నిత్యపూజ, రుక్మిణి వేణుగోపాలస్వామి కళ్యాణోత్సవం వాసుదేవాశ్రమ భక్తజన బృందం ఆధ్వర్యంలో అంగరంగై వైభవంగా జరిగింది. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జనగామ శరత్‌రావు, జడ్పిటిసి గుండం నర్సయ్య, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కలకొండ కిషన్‌రావు, బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ జెల్ల వెంకటస్వామి, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు, భక్తులు పాల్గొని స్వామివారి కళ్యాణాన్ని కనులారా వీక్షించి తీర్థ ప్రసాదాలను తీసుకుని స్వామివారి సేవలో తరించారు.



# ఘనంగా శ్రీవెంకటేశ్వరస్వామి జాతర

చందుర్తి, ప్రభాతవార్త :

చందుర్తి మండలం లింగంపేట గ్రామ శివారులోని శ్రీ గండి వెంకటేశ్వరస్వామి జాతర ఆదివారం ఘనంగా జరిగింది. ప్రతి సంవత్సరం స్వామివారి జాతరను వైభవంగా నిర్వహిస్తారు. ఉదయం నుండి సాయంత్రం వరకు పెద్ద ఎత్తున భక్తులు స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. స్వామివారిని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతుని కోరుకుంటూ తమరిని ఆహ్వానించిన శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయ కమిటీకి గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గడ్డం శ్రీనివాస్, పల్లి గంగాధర్, తర్రె లింగం, అభి, గంధం మనోజ్‌గౌడ్, అక్కెనపల్లి శ్రీనుతో పాటు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.



# ఆదివాసీ గ్రామాన్ని తరలించవద్దు

## పాండిచ్చేరి తెలుగు విద్యార్థుల డిమాండ్

గూడూరు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలోని మారుమూల అటవీ ప్రాం తంలో ఉన్న దొరవారి తిమ్మాపురం గ్రామాన్ని పునరావాసం పేరుతో వేరే చోటికి తరలించే ప్రయత్నాని న్ని అధికార యం త్రాంగం వెంటనే విరమిం చాలని పాండిచ్చేరి విశ్వవి ద్యాలయ తెలుగు విద్యార్థులు డిమాండ్ చేసారు. అడవుల రక్షణ పేరుతో అధికారులు మండలంలోని తిమ్మాపురం గ్రామాన్ని ఖాళీ చేయించే ఆలోచనలో ఉన్నట్లు మీడియా ద్వారా, ఆ గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న ఈ ప్రాంతానికి చెందిన విశ్వ విద్యాలయ విద్యార్థులు అక్కడి తెలుగు విద్యార్థులతో కలిసి ఆదివారం తమ గళం వినిపించారు. ఈమేరకు విశ్వ విద్యాలయ ప్రధాన గేటు వద్ద కొద్ది సేపు ఆందోళన నిర్వ హించారు. ఈ సందర్భ ంగా విశ్వ విద్యాలయం లో ఎంఎ చదువుతున్న తిమ్మాపురం గ్రామ విద్యా ర్థి డి. అవి నాష్, తెలుగు విద్యార్థుల



అసోసియేషన్ అధ్య క్షుడు దనసరి సుధా కర్‌లు అక్క డ ఆదివారం చేపట్టిన ఆం దోళన కార్య క్రమం గురించి చర వాణిలో తెలిపారు. అధికారయంత్రాంగ నిర్ణ యాన్ని వ్యతిరేకిస్తున్న తిమ్మాపురం గ్రామస్తులకు తమ విద్యార్థి అసోసియేషన్ అండగా ఉంటుందని తెలిపారు. గ్రామాన్ని ఖాళీ చేయించే ఆలోచనను విరమించుకొని గ్రామానికి కావాల్సిన మౌలిక వసతులను కల్పిం చాలని డిమాండ్ చేసారు. అధికారులు తమ ప్రయ తా న్నిన్ని విరమించు కోకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని అన్నారు. గేట్ ధర్నాలో తమతో పాటు రాంబాబు,మనోజ్, పవన్, దిలీప్, రవి,రాకేష్, లత పాల్గొన్నట్లు వారు తెలిపారు.

# బొడ్రాయి ప్రతిష్టాపనకు విరాళం

కేసముద్రం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

మండలంలోని కల్వల గ్రామంలో చేపట్టనున్న బొడ్రాయి పునః ప్రతిష్ట కార్యక్రమానికి ఆ గ్రామ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో రూ. 54 వేలు విరాళం అందజేసారు. సర్పంచ్ గంట సంజీవరెడ్డి ఆధ్వ ర్యంలో ప్రతిష్టాపన కమిటీకి ఆదివారం ఈ మొత్తాన్ని అందజ ేసారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘాన్ని సర్పంచ్ అభినం దించారు. ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘం ప్రతినిధులు కూన భద్రాద్రి, సింగంశెట్టి ఏకాంతం, గొట్టం యాకాంతం, ఆకుల సుధ్యాకర్, సూరయ్యలతో పాటు ప్రతిష్టాపన కమిటి అధ్యక్షుడు పెరుమాండ్ల



ఎల్లగౌడ్, వార్డు సభ్యులు శ్రీను, రామ్మోహన్‌రెడ్డి, యాకన్న తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్‌రెడ్డి ని విమర్శించే స్థాయి సతీష్‌రెడ్డి కి లేదు

**- కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపెల్లి రాజేందర్ గౌడ్**



ములుగు టౌన్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

రేవంత్ రెడ్డిని విమర్శించే స్థాయి సతీష్‌రెడ్డికి లేదని ములుగు జిల్లా కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపెల్లి రాజేందర్ గౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లా డుతూ హాత్ సే హాత్ జోడో యాత్ర ప్రారంభోత్స వ కార్యక్రమం మేడారం వనదేవతల ఆశీర్వాదంతో ముందుకు సాగాల నుకుంటున్న టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డిపై భారత రాష్ట్ర సమితి పార్టీ రెడ్ కో చైర్మన్ సతీష్ రెడ్డి విమర్శించడం సిగ్గు చేట న్నారు. ఇంకోసారి అసత్యపు ప్రచా రం చేసినా, అవమానకర వాఖ్యలు చేసినా ఊరుకునే ప్రసక్తే లేద న్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవిచందర్, వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఆకుతోట చంద్రమౌళి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మట్టెవాడ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.




## విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలి

కేసముద్రం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త



అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్న బడ్జెట్‌లో విద్యా రంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని పిడిఎస్‌యు కెయుసి విభాగం కార్యదర్శి కామగోని శ్రావణ్ డిమాండ్ చేసారు. స్వరా ష్ట్ర సాధన కోసం ముందుండి ఉద్యమాన్ని నడిపించిన విద్యార్థులకు సొంత రాష్ట్రంలో విద్యా రంగానికి స్వల ్ప నిధులు కేటాయించడం విచారకరమన్నారు. బడుగు బలహీన వర్గాలకు విద్యను దూరం చేసే పరిస్థితులు తీసుకువస్తున్నారన్నారు. కెజి నుండి పిజి వరకు ఉచిత విద్యను అందిస్తామని కెసిఆర్ ఇచ్చిన హామీలు గాలికొదిలేసారన్నారు. ప్రైవేటు యూనిర్సిటీలకు విచ్చలవిడిగా అనుమతులు ఇస్తూ కార్పోరేటీకరణను ప్రోత్సహిస్తున్నారన్నారు. వసతిగృహ విద్యార్థులకు మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలన్నారు. గురుకులాలు, హాస్టళ్లకు స్వంత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేసారు. అర్హులైన నిరుద్యోగులందరికీ నిరుద్యోగ భృతి చెల్లించాలన్నారు.

## మక్కపంటను ధ్వంసం చేసిన అడవి పందులు

గూడూరు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త



అడవి పందు స్వైం విహారంతో మక్కజొన్న పంట ధ్వంసమైన సంఘటన మండలంలోని సీతానాగారం గ్రామంలో జరిగింది. గ్రామ శివారు లోని ఆదివారంపేట సమీపంలో ఉన న్న కొమాండ్ల రమణారెడ్డి, సురేందర్ ంఢ్డిలకు చెందిన మక్కజొన్న చేనును మక క్కజొన్న చేనును ధ్వంసం చేసినట్లు తెలిపారు. ఇటీవలి కొద్దిరోజులుగా అడవి పందులు సమీప పంటపొలాల్లో చొరబడి పంటలను ధ్వంసం చేయడం వల్ల రైతులు నష్టపోతున్నారని, ఈ విశయాన్ని అటవీ అధికారుల ధృష్టికి తీసుకువెళ్లినా చర్యలు లేవని అన్నారు. ఇప్పటికైనా అడవి పందుల దాడుల నుండి తమ పంటలను కాపాడాలని వారు కోరుతున్నారు.

## రోడ్డు ప్రమాదంలో యాచకురాలి మృతి

గూడూరు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త



గుర్తు తెలియని వాహనం ఢీకొని మండలంలోని బొద్దుగొండ గ్రామంలో ఓ యాచకురాలు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన ఆదివారం రాత్రి జరిగింది. గ్రామస్తులు తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. సుమారు ముప్పయి సంవత్సరాల క్రితం ఎక్కడి నుండి వచ్చిందో తెలియని యాచకురాలు గుంజ వీరమ ్మ (65) ఆ గ్రామ బస్టాండ్ షెడ్‌లో ఉంటూ గ్రామస్తుల సహాయ సహకారాలతో జీవనం గుడుపుతున్నది. కాగా ఆదివారం రాత్రి రోడ్డుపై ఉన్న వీరమ్మను మహబూబాబాద్ వైపు వేగంగా వెళుతున్న ఓ గుర్తు తెలియని కారు ఢీకొట్టింది. ఈ సంఘటనలో వీరమ్మ తీవ్రంగా గాయపడింది. వైద్య చికిత్సకు తరలించేందుకు స్థానికులు ప్రయత్నించిన్పటికీ ఆమె కొద్ది సేపటికే మృతి చెందింది. ప్రమాదానికి కారణమైన కారును ఆపకుండా తీసుకుపోవడంతో దాని కొరకు పోలీసులు సహాయంతో గాలించే ప్రయత్నం చేస్తున్నారు.

# తైక్వాండో తరగతులను ప్రారంభించిన సీఐ

ములుగు టౌన్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

ములుగు జిల్లా కేంద్రంలో తైక్వాండో శిక్షణ తరగతులను ములుగు సీఐ మేకల రంజిత్ కుమార్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ తైక్వాండో నేర్చుకోవడం ద్వారా పిల్లల్లో శారీరకంగా, మానసికంగా, ఆరోగ్యంగా, దృఢంగా తయార వుతారని అన్నారు. ఎస్ఎంఏ తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో మాస్టర్ తనుగుల అనిల్ యాదవ్ పర్యవేక్షణలో నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ




అవకాశాన్ని పిల్లల తల్లిదండ్రులు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసుదేవరెడ్డి, ప్రజా దర్బార్ స్టాఫ్ రిపోర్టర్ చల్లగురుగుల రాజువర్ధన్, పోస్టాపీస్ సమ్మయ్య, తైక్వాండో మాస్టర్ వంశీ, జన్ను విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# వాగ్ధానాలను నెరవేర్చడంలో పాలకులు విఫలం

**దుగ్గొండి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**

ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్ధానాలను నెరవేర్చడంలో పాలకులు పూర్తిగా విఫలం అయ్యారని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మండలంలోని గిర్నిబావిలో పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు జూడో యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మోసూరిత మాటలతో ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. దేశాన్ని రాష్ట్రాన్ని కాపాడుకునే బాధ్యత మనందరిపై ఉందన్నారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ఇంటికో ఉద్యోగం అని చెప్పిన పాలకులు ఒకరికి కూడా ఇవ్వలేదన్నారు. తుపాకి రాముని మాటలతో ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. నాలుగు వేల కిలో మీటర్ల పాదయాత్రను ముగించిన సందర్భంగా జూడో యాత్రను నిర్వహిస్తున్నామన్నారు. రైతులకు 24గంటల ఉచిత విద్యుత్ సరఫరామని చెప్పిన పాలకులు పూర్తిగా ఇవ్వడం లేదన్నారు. దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తామని చెప్పి ఇవ్వడం లేదన్నారు. దళితులకు డబుల్‌బెడ్ రూమ్ అని చెప్పి ఒకరికి కూడా ఇవ్వలేదన్నారు. జూడో యాత్ర ప్రజలకు అండగా నిలువాలన్నారు. అవినీతి పాలనను నిర్మించేందుకు యాత్రను చేస్తున్నామన్నారు. రాభోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా ప్రతి కార్యకర్త గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీని భలోపేతం చేసే విధంగా నిరంతరం కృషి చేయాలన్నారు.



విద్యుత్ బిల్లులు అధికంగా సామాన్య మానవులపై అధికంగా సామాన్య ప్రజలపై పెనుభారం మోపుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు తోకల శ్రీనివాస రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఎర్రల్ల బాబు, నాయకులు, హింగోలి రాజేశ్వర్‌రావు, రామారావు, పెండ్యాల రాజు, తక్కళ్లపెల్లి రవీందర్‌రావు, పాల్వాయి శ్రీనివాస్, పార్వతమ్మ, దేవేందర్‌రావు, నర్సింగరావు, గిన్నె స్వామి, వేముల ఇంద్రేదవ్, కిరణ్‌రెడ్డి, కొలిపాక భాస్కర్, వేముల సాంబయ్య, లక్ష్మణ్‌నాయక్, మంద యాకయ్యగౌడ్, గోపాల్‌నాయక్, కొలిపాక భాస్కర్, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పెద్దిని సన్మానించిన పద్మశాలి కులబాంధవులు



**నర్సంపేట, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**

స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పద్మశాలి భవనానికి రూ. కోటి రూపాయలు నిధులు మంజూరు చేసిన సందర్భంగా పద్మశాలి కులబాందవులు అధిక సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి కోటి రూపాయలు మంజూరు చేసినందున శుభసందర్భంలో కుల బాంధవులు పురుషులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఘనంగా సన్మానం చేసి అభినందనలు తెలిపారు. అధ్యక్షులు బాల్నె సర్వేశం మాట్లాడుతూ పద్మశాలి కుల సంఘ ఆత్మగౌరవ భవన నిర్మాణంతో పాటు మార్కండేయ గుడి, స్మశానవాటిక నిర్మాణాలు చేపట్టాలని, మార్కండేయ కాలనీలో మురికి కాలవలు సీసీ రోడ్లు, ఇతర సౌకర్యాల నిమిత్తం అభివృద్ధిలో తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాగెల్లి వెంకటనారాయణగౌడ్, గుంటి కిషన్, జుర్రు రాజు, మండల సంఘ అధ్యక్షులు కుసుమ భద్రయ్య, పొదుపు సంఘాల సమన్వయ కర్త నామాల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి కూచనా శ్రీనివాసరావు, కోశాధికారి శ్రీరాముల శంకరయ్య, గడ్డం రాజేందర్, కోదాటి వీరస్వామి, కోడాటి మోహన్‌కృష్ణ, మేరుగు సాంబయ్య, బాల్నె బాల్‌లింగం, వెల్లండి వెంకటేశ్వర్లు, యువజన సంఘం అధ్యక్షులు శ్రీరాముల కోటేశ్వర్, పర్వ శ్రీధర్, మార్కొండేయ కాలనీ అధ్యక్షులు పెండెం శివానంద్, మహిళా అధ్యక్షురాలు వెల్దండి స్వరూప, కోదాటి అనిత, పెండెం భాస్కర్, పెండెం వెంకటేశ్వర్లు, మండల శ్రీను, యువజన సంఘం మహిళా సంఘాల సభ్యులు కుల బాంధవులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



**దుగ్గొండి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**

మండలంలోని చాపలబండ గ్రామానికి చెందిన తోకల వినయ్‌రెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. ఆదివారం నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి మృతుడి తండ్రి తోకల శ్రీనివాస్‌రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి ఎలా మృతిచెందారో వివరాలను అడిగి తెలుసుకున్నారు. అధైర్యపడవద్దని మనోధైర్యం కల్పించారు. అనంతరం సంతాపం తెలిపారు. ఈ పరామర్శలో మండల పార్టీ అధ్యక్షులు సుకినె రాజేశ్వర్‌రావు, ఎంపిటిసి పిండి కుమారస్వామి, మట్ట రాజు, భూసాని రమేష్, కంచరకుంట్ల శ్రీనివాస్‌రెడ్డి, తోటకూరి రాజు, కిషన్‌రెడ్డి, ఉమమహేశ్వర్‌రెడ్డి, కట్టయ్య తదితరులు ఉన్నారు.

## అన్న ప్రసన్న వేడుకకు హాజరైన బిఆర్ఎస్ మండల నాయకులు

**మంగపేట రూరల్ ప్రభాతవార్త:**



ఆదివారం రోజున మంగపేట మండలంలో నర్సింహసాగర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ ఉపాధ్యక్షులు గౌని రమేష్ కుమారుడైన కార్తికేయ గౌడ్ అన్నప్రసన్న వేడుకకు మండల పార్టీ అధ్యక్షులు, మాజీ ఎంపీటీసీ, సర్పంచ్ కుడుముల లక్ష్మీనారాయణ హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, సొసైటీ వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్, నర్సింహసాగర్‌ను గ్రామ కమిటీ అధ్యక్షులు ఉడుగుల శ్రీనివాస్, పిఎసిఎస్ డైరెక్టర్ నర్రా శ్రీధర్, మండల ఆర్గనైజేషన్ సెక్రెటరీ చల్లగురుగుల తిరుపతి, మండల నాయకులు కటికనేని సత్యనారాయణ, యర్రంశెట్టి రామకృష్ణ, మండల సోషల్ మీడియా ఇంచార్జ్ గుడివాడ శ్రీహరి, కత్తిగూడెం గ్రామ సోషల్ మీడియా ఇంచార్జ్ గందం కిషోర్, గట్టు మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్‌రెడ్డి పాదయాత్రను విజయవంతం చేయండి

**మంగపేట ఫిబ్రవరి5, ప్రభాతవార్త**

తెలంగాణా పీసీసీ అధ యక్షులు రేవంత్‌రెడ్డి సోమవారం నుండి పాదయాత్ర ప్రారంభిస్తున్న సందర్భంగా తెలంగాణాలో కాంగ్రేస్ పార్టీకి పూర్వ వైభవం దిశగా అడుగులు పడుతున్నాయని దీనికి వన దేవతలైన సమ్మక్క-సారలమ్మ పాదాల సన్నిధి నుండి ప్రజా సమస్యలపై పాదయాత్ర చేస్తున్న సందర్బంగా ఆయన పాదయాత్రను విజయవంతం చేయాలని ములుగు జిల్లా యూత్ కాంగ్రేస్ ప్రధాన కార్యదర్శి కోడెల నరేష్ ఆదివారం పిలుపు నిచ్చారు.మంగపేట మండలంలోని అన్ని గ్రామాల్లో వాడవాడలా తిరుగుతూ ప్రజలను చైతన్య పరుస్తూ రేవంత్‌రెడ్డి హాత్‌సేహాత్ జోడో యాత్రను ఫిబ్రవరి6 సోమవారం నాడు తాడ్వాయి మండలం సమ్మక్క-సారలమ్మ ఆలయం నుండి ప్రారంభం కానున్న పాదయాత్రకు పెద్ద ఎత్తున తరలివచ్చి అక్రమ పాలకునుండి మన రాష్ట్రాన్ని కాపాడు కోవాలని నరేష్ ఇలుపు నిచ్చారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**దుగ్గొండి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**



ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి చదువులమ్మ చెట్ల క్రింద కలుసుకున్న వేళ. మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్‌లో 2005-2006పదో తరగతి బ్యాచ్‌కి చెందిన 120మంది విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. చదువులు నేర్పిన ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. 18 సంవత్సరాల తర్వాత కలుసుకున్న విద్యార్థులు ఒకరినొకరు పలకరించుకొని ఆలింగనం చేసుకున్నారు. చదువులు నేర్పిన తరగతి తిరిగి ఒక్కసారి గతంలో జరిగిన వాటిని నెమరు వేసుకున్నారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని ఆనందంలో మునిగాపోయారు. వివిధ స్థాయిల్లో స్థిరపడ్డారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సాయన్న, కృష్ణారెడ్డి, కాంతయ్య, సాల్మన్ రాజు, విద్యార్థులు చల్ల కిషన్, కంది కొండ సుధాకర్, అనిల్, సురేష్, రావుల సుమన్, భాస్కర్, మురళి, రమణాచారి, కందికొండ కుమార్, సాగర్, అశోక్, యువరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు కాలనీవాసుల కృతజ్ఞతలు

**చెన్నారావుపేట, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**

చెన్నారావుపేట గ్రామశివారు రాజీవ్‌నగర్ కాలనీ వాసులు ఆదివారం ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుకున్నారు. ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణానికిగాను ప్రభుత్వం ఇటీవలే రూ.70లక్షలు కేటాయిం చింది. ఈ మేరకు కాలనీ పెద్దలు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు నర్సంపేటలోని క్యాంపు కార్యాలయానికి చేరుకొని ఎమ్మెల్యేకు పూలమాల వేసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఎన్నడు కాలనీలో రోడ్ల అభివృద్ధి జరుగలేదన్నారు. పెద్ద మొత్తంలో నిధులు మంజూరి కావడం ఎంతో గర్వకారణమన్నారు. రానున్న రోజుల్లో కాలనీ అభివృద్ధి కోసం మరిన్ని నిధులు కేటాయించాలని విన్నవించు కున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు జంగిలి సదయ్య, బిఆర్ఎస్ ఎస్సీ సెల్ గ్రామ అధ్యక్షులు నర్మెట్ట




సాంబయ్య, మండల నాయకులు రాజేందర్, నర్మెట్ట యాదగిరి సాదు నర్సింగరావు, పందిర్ల తదితరులు పాల్గొన్నారు.